

జురెల్, కుల్దీప్‌పైనే ఆశలు

- జైస్వాల్ అర్ధసెంచరీ
- ఇండియా 219/7

8

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 200 | విజయవాడ, ఆదివారం 25 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 25 February 2024 | Rs

సిటీ◆


నేడు గ్రూప్-2 స్క్రీనింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఎపిపిఎస్‌సి) విడుదల చేసిన గ్రూప్-2 పోస్టులకు ఆదివారం స్క్రీనింగ్ పరీక్ష జరగనుంది. మొత్తం 897 పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 4.80లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో 1327 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ జరగనుంది. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పరీక్షల తీరును నిరంతరం పర్యవేక్షించేందుకు సిసి టీవీ కెమెరాలు, 24 మంది ఐఎఎస్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు 450 మంది రూట్, 1300 మంది లైజనింగ్ అధికారులను నియమించామన్నారు. 24,142 మంది ఇన్విజిలేటర్లు, మరో 8,500 మంది ఇతర సిబ్బందిని పరీక్షా కేంద్రాల్లో నియమించామన్నారు. 3,971 మంది పోలీస్ సిబ్బందిని, 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.

99 మందితో తొలి జాబితా

- విడుదల చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపి స్థానాలు
- ఓటు బదిలీ జరగాలన్న ఇరు పార్టీల అధినేతలు



తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం-జనసేన పార్టీల శాసనసభ అభ్యర్థుల తొలిజాబితా విడుదలైంది. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఉమ్మడిగా శనివారం ఉదయం ఈ జాబితాను విడుదల చేశారు. చంద్రబాబునాయుడి నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలోని 175 శాసనసభ స్థానాల్లో జనసేన 24 స్థానాల్లో పోటీ చేస్తుందని, 25 లోక్‌సభ స్థానాల్లో 3 స్థానాల్లో బరిలోకి దిగుతుందని ఈ సందర్భంగా ఇరుపార్టీల నేతలు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో టిడిపి పోటీ చేస్తుందని తెలిపారు. 'బిజెపి కూడా కలిసివస్తే ఆ పార్టీకి కేటాయించే సీట్లపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటాం' అని చంద్రబాబు చెప్పారు. తమ పొత్తును ఆశీర్వదించి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ఓటు బదిలీ జరిగేలా ఇరు పార్టీల కార్యకర్తలు తప్పనిసరిగా చూడాలని కోరారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసమే : చంద్రబాబు నాయుడు

రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి జనసేన కలిసి పోటీ చేస్తున్నాయని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక నుండి జగన్ విధ్వంసం మొదలుపెట్టారని అన్నారు. తమ పొత్తు ప్రకటించిన రోజే తాము గెలిచామని, అప్పటి నుంచి వైసిపి కాడిపడేసిందని తెలిపారు. రౌడీయిజం, దొంగ ఓట్లు చేర్చి గెలవాలని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చూస్తున్నారని అన్నారు. అవినీతి డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలు ఒక పక్క, రౌడీయిజం, అక్రమ సొమ్ము, ధనబలం, పెత్తందారులు ఉన్న వైసిపి మరోపక్క ఉందని చెప్పారు. ప్రజలే ముందుకు వచ్చి తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. అభ్యర్థుల ఎంపికలో ఎప్పుడూ చేయని కసరత్తు చేశానని చెప్పారు. ప్రకటించిన 99 స్థానాల్లో 23 మందికి కొత్తగా అవకాశం కల్పించామని తెలిపారు.

ప్రయోగం చేయలేను : పవన్ కళ్యాణ్

తమ పార్టీ నుంచి ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేయడం కంటే తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. కొంతమంది 45 కావాలి, 75 కావాలి అంటున్నారని చెప్పారు. 2019లో 10 స్థానాలు తమ పార్టీ గెలిచి ఉంటే ఎక్కువ స్థానాలు అడగడానికి అవకాశం ఉండేదని వారితో చెప్పానని తెలిపారు. అందుకే తక్కువ స్థానాల్లో గట్టి పోటీ ఇవ్వాలని, 24 స్థానాల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తే 21 అసెంబ్లీ స్థానాలు వాటిలో భాగమవుతాయని, వీటిని కూడా కలుపుకుంటే 40 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లే లెక్క అని చెప్పారు. టిడిపి-జనసేన పొత్తు బలంగా ఉండాలని అన్నారు. తమ పార్టీ కార్యకర్తలు టిడిపికి ఓటు వేయడం ఎంత ముఖ్యమో, టిడిపి ఓటు జనసేనకు వేయడం అంతే ముఖ్యమని చెప్పారు. వైసిపి పన్నాగాలు సృష్టిస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు. వైసిపి విముక్త రాష్ట్రమే ప్రథమ అజెండా అని అన్నారు. వైఎస్ జగన్ సిద్ధమంటే తాము యుద్ధం చేస్తామని వ్యాఖ్యానించారు. సీట్ల సర్దుబాటులో బిజెపిని కూడా దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కె అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, కె నాగబాబు పాల్గొన్నారు.

టిడిపి - జనసేన కూటమి అభ్యర్థులు వీరే.. 2

ఢిల్లీ సరిహద్దులో ఉద్యమ జ్యోతులు



- కేంద్రం తీరుపై అన్నదాతల ధర్మాగ్రహం
- శంభూ, ఖనౌరీ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ
- కొనసాగుతున్న ఇంటర్నెట్ ఆంక్షలు

7

హర్యానా పోలీసుల ఘాతుకానికి ప్రాణాలు కోల్పోయిన యువరైతు శుభకరణ్‌సింగ్‌కు నివాళులర్పిస్తూ శంభు వద్ద శనివారం ఉద్యమ జ్యోతులు వెలిగిస్తున్న రైతులు

జూలై 1 నుంచి అమల్లోకి కొత్త క్రిమినల్ చట్టాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు శనివారం కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్)-2023, భారతీయ సాక్ష్య బిల్లు(బిఎస్)-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్)-2023లు 1860 నాటి భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), క్రిమినల్ ప్రొసీజర్ (సిఆర్పిసి) కోడ్ -1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఎ)- 1872 స్థానాలను భర్తీ చేయనున్నాయి. వీటికి పార్లమెంట్ ఆమోదం తరువాత, డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఆ తరువాత చట్టాలుగా మారాయి. జాతీయ భద్రతకు ప్రమాదకరమైన టెర్రరిజం, కొట్టిచంపడం వంటి నేరాలకు కఠిన శిక్షలను ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. ఏడేళ్లు, అంతకు పైబడి శిక్ష పడిన నేరాల్లో ఫోరెన్సిక్ తప్పనిసరని ఈ చట్టాలు చెబుతున్నాయి. భారతీయ



న్యాయ సంహితలో 20 కొత్త నేరాలు చేర్చగా, ఐపిసిలో ఉన్న 19 నిబంధనలను తొలగించారు. 33 నేరాల్లో జైలు శిక్షను పెంచారు. 83 నిబంధనలలో జరిమానా పెంచగా.. 23 నేరాలలో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశపెట్టారు. ఆరు నేరాల్లో సమాజసేవను శిక్షగా మార్చారు.

నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవాలి: ఎఐ ఆర్‌టిడబ్ల్యుఎఫ్

జూలై 1నుండి కొత్త క్రిమినల్ చట్టాలు అమలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఇది తన హామీ నుండి వెనక్కి మళ్లి దేశ ప్రజలను మోసం చేయడమేనని, డ్రైవర్లను బాధితులుగా చేయడం తప్ప మరొకటి కాదని పేర్కొంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సంఘం ఆఫీస్ బేరర్లు, వర్కింగ్ కమిటీ సమావేశాలు ఫిబ్రవరి 27, 28 తేదీలలో తిరువనంతపురంలో జరగనున్నాయని, కార్యాచరణ కార్యక్రమంతో సహా ఈ అంశంపై చర్చిస్తామని అన్నారు. రోడ్డు రవాణా కార్మికులు, భాగస్వామ్య దారులందరూ నోటిఫికేషన్‌ను రద్దు చేయడానికి కార్యాచరణ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని ఎఐఆర్టిడబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు.

నేడు,రేపు రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉత్తరకోస్తా, యానాం. దక్షిణకోస్తా, రాయలసీమల్లో ఈనెల 25, 26 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశంఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బంగాళాఖాతంలో ఉపరితర అవర్తనం కొనసాగుతుండటం ఈ వర్షాలకు కారణమని తెలిపింది. దక్షిణ తెలంగాణ నుంచి దక్షిణ తమిళనాడు వరకు ఉన్న ద్రోణి సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని పేర్కొంది.

ముస్లిం వివాహాలు-విడాకుల చట్టం రద్దు

- అసోం బిజెపి ప్రభుత్వ ఆమోదం
- ముస్లింలే లక్ష్యంగా తీసుకున్న నిర్ణయమన్న విమర్శకులు

7



బహిరంగ సభకు హాజరైన ఉద్యోగులు, స్థానికులు



మాట్లాడుతున్న ఇషిత ముఖర్జీ, వేదికపై పుణ్యవతి , జగ్గునాయుడు తదితరులు

ఐక్య ఉద్యమాలతోనే 'ఉక్కు' పరిరక్షణ

- ఐద్వా జాతీయ నాయకులు ఇషిత ముఖర్జీ

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

ఐక్య ఉద్యమాలతోనే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలమని ఐద్వా జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ ఇషిత ముఖర్జీ అన్నారు. 'విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలి' పేరిట ఉక్కు నగరంలో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖ ఉక్కుపై జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ని, బ్యాంకింగ్ తదితర సెక్టార్లను ప్రయివేటీకరణ కాకుండా ఉద్యమాల ద్వారా కాపాడుకున్నామని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కార్మికుల పోరాటం కూడా తప్పకుండా విజయం సాధిస్తుందన్నారు. ప్రభుత్వ రంగం ఉంటేనే రిజర్వేషన్లు అమలు అవుతాయని, భవిష్యత్తు తరాలకు మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యమైతే భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కరువవుతాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. ప్రయివేటీకరణ, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ ప్లాంట్‌కు ప్రయివేటీకరణ గండాలు చాలా సంవత్సరాల నుంచి ఉన్నాయని, వాటన్నింటినీ కార్మికులు సమర్థవంతంగా తిప్పికొట్టారని గుర్తు చేశారు. గతంలో నష్టాల్లోకి వెళ్లినప్పుడు బిఐఎఫ్‌ఆర్ నుంచి స్టీల్‌ప్లాంట్ బయటపడిందని తెలిపారు. పోస్కో వంటి సంస్థలు ప్లాంట్‌ను కైవసం చేసుకుందామని చేసిన కుట్రలు ఫలించలేదని వివరించారు. ఇప్పుడు ప్లాంట్‌లోకి వచ్చిన జిందాల్ సంస్థను తిప్పికొట్టడం అసాధ్యమేమీ కాదన్నారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లోని కార్మిక సంఘాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తోన్న యాజమాన్య వైఖరిని ఖండించారు. సభలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి, కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు పివిఎస్‌బి.శ్రీనివాసరాజు, ఐద్వా నాయకులు మణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

'మిమ్స్' ఉద్యోగుల పోరాటంపై నిర్బంధం

- సిఐటియు నాయకుల సహా పలువురు అరెస్టు
- డిసిఎల్ కార్యాలయాన్ని ముట్టడించిన ఉద్యోగులు

పేపర్ లీక్ ప్రదేశ్

- యోగి సర్కార్‌పై పోలీసు అభ్యర్థుల ఆగ్రహం
- మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్

• లోపలి పేజీలో..•



చెరువులో పడిపోయిన ట్రాక్టరును వెలికి తీస్తున్న స్థానికులు

యుపిలో ఘోర ప్రమాదం

- చెరువులో ట్రాక్టర్ పడి 24 మంది మృతి
- మరో 20 మందికి గాయాలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని కాశ్‌గంజ్ జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం సంభవించింది. కాదంజ్‌గంజ్ వద్ద గంగా నదిలో స్నానాలు చేసేందుకు యాత్రికులు వెళ్తున్న ఒక ట్రాక్టర్ ట్రాలీ రోడ్డు పక్కన ఉన్న చెరువులో పడిపోవడంతో 24 మంది చనిపోయారు. మరణించినవారిలో 8 మంది చిన్నారులున్నారు. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

రమణ దీక్షితులుపై కేసు నమోదు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై కేసు నమోదైంది. టిటిడి సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా మానటరింగ్ సెల్ ఉద్యోగి ఎల్.మురళి సందీప్ ఫిర్యాదు మేరకు ఐపిసి 153 (ఎ), 295, 295-ఎ, 505 (2),



ఆర్/డబ్ల్యు 120 (బి) సెక్షన్ల కింద క్రైమ్ నెంబర్ 03/2024తో తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. ఒన్‌టౌన్ ఎస్ఐ పిఆర్.లక్ష్మి రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తిరుమల ఆలయంలో అక్రమాలు, శ్రీవారికి జరగాల్సిన కైంకర్యాలలో లోపాలు జరుగుతున్నాయంటూ, టిటిడి ఇఒ ఎవి.ధర్మారెడ్డి క్రిస్టియన్ అంటూ రమణ దీక్షితులు చెప్పినట్లు ఓ వీడియో నెట్టింట వైరల్ అయింది. ఈ నేపథ్యంలో కేసు నమోదు కావడంతో ఆయన స్పందించారు. తాను అలా మాట్లాడలేదని, అటువంటి స్వభావం తనది కాదని చెప్పారు. తరతరాలుగా స్వామి వారి కైంకర్యాలు చేస్తున్నట్లుగానే ఇప్పుడూ చేస్తూ వస్తున్నామన్నారు.

మూడవ ఏడాదిలోకి ఉక్రెయిన్ యుద్ధం

- ఇప్పటికైనా ముగింపు పలకాలి !
- అంతర్జాతీయ సమాజం ఆకాంక్ష



మాస్కో, కీవ్ : ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య ప్రారంభించి శనివారంతో రెండేళ్ళు పూర్తయింది. ఈ ఘర్షణకు పరిష్కారం కనుగొనాలనే ఉద్దేశం అమెరికాకు కానీ, దాని తైనాతీలైన యూరప్ దేశాలకు కానీ ఏ కోశానా ఉన్నట్టు కనిపించడం లేదు. ఉక్రెయిన్‌ను పావుగా చేసుకుని రష్యాను దెబ్బతీయడమే పశ్చిమ దేశాల ఏకైక లక్ష్యంగా ఉంది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, డబ్బు ఇచ్చి రష్యాపైకి ఎగదోస్తున్నాయి. ఈ యుద్ధంలో ఇప్పటికే ఉక్రెయిన్ చాలా వరకు నష్టపోయింది. బఖుమత్‌ను గతంలో స్వాధీనం చేసుకున్న రష్యా, తాజాగా ఉక్రెయిన్ తూర్పు పట్టణమైన అవదేవ్క‌ను ఇటీవల స్వాధీనం చేసుకుంది, ఈ యుద్ధంలో ఇంతవరకు రెండు లక్షల మందికిపైగా జనం చనిపోయారు. దాదాపు 14 లక్షల మంది శరణార్థులుగా ఇతర దేశాలకు తరలివెళ్లారు. ఉక్రెయిన్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పశ్చిమ దేశాలు మద్దతుతో తిరుగుబాటు చేసి కూల్చివేయడం, నాటో కూటమిలో ఉక్రెయిన్‌కు సభ్యత్వం కల్పించడం, రష్యా సరిహద్దుల వరకు నాటో దళాల విస్తరణ వంటి కవ్వింపు చర్యల నేపథ్యంలో రష్యా 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌లో సైనిక చర్య ప్రారంభించింది.. తొలుత ఇది సైనిక చర్యగానే ప్రారంభమైనా తదనంతర కాలంలో సుదీర్ఘ ఘర్షణగా రూపాంతరం చెందింది. కాగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఈ ప్రతిష్టంభనకు తక్షణ పరిష్కారం కనుచూపు మేరలో కనిపించడం లేదు

ఈ నేపథ్యంలో తక్షణమే ఈ సంక్షుభిత పరిస్థితులకు స్వస్తి పలకాల్సిందిగా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటానియో గుటెరస్ కోరారు. శుక్రవారం భద్రతా మండలి సమావేశంలో ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళి, అంతర్జాతీయ చట్టాలు, తీర్మానాల ప్రాతిపదికన శాంతి నెలకొనాల్సిన సమయమిదని వ్యాఖ్యానించారు. శాంతియుత మార్గాల ద్వారా అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించుకోవాల్సి వుందని అన్నారు. అన్ని దేశాలు కూడా మరో దేశం ప్రాదేశిక సమగ్రత లేదా రాజకీయ స్వాతంత్ర్యాలకు వ్యతిరేకంగా ఎలాంటి బల ప్రయోగానికి పాల్పడడం లేదా బెదిరించడం వంటివి చేయరాదని ఆయన కోరారు. ఉక్రెయిన్‌లో సాగుతున్న యుద్ధ పర్యవసానాలు ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ ఘర్షణలు మరింత పెచ్చరిల్లి, విస్తరించే ప్రమాదం కూడా పొంచి వుందన్నారు. భౌగోళిక రాజకీయ విభేదాలు తీవ్రతరమై, ప్రాంతీయ అస్థిరతలు పెచ్చరిల్లి, ఇతర అత్యవసర అంతర్జాతీయ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్థిక పర్యవసానాలు

ఈ యుద్ధం వల్ల ఆహార ధరలు విపరీతంగా పెరిగాయి, పలు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఎదురు దెబ్బలు తగిలాయి. అంతర్జాతీయంగా జీవన వ్యయ సంక్షోభం పెరిగింది. దీనివల్ల వర్ధమాన దేశాలు బాగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ యుద్ధంలో సామాన్య పౌరులు, సైనిక బలగాలు మొత్తంగా 2లక్షల మంది వరకు మరణించారని ఒక అంచనా.

అమెరికా, ఇయు కొత్త ఆంక్షలు

రష్యాపై అమెరికా, యురోపియన్ యూనియన్‌లు కొత్త ఆంక్షలను విధించాయి. దాదాపు 600 వరకు కొత్త ఆంక్షలను రష్యాపై మిగతా 7లో



బాధ్యతలు స్వీకరిస్తున్న రజని

ఉపలోకాయుక్తగా రజని ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపలోకాయుక్తగా పి.రజని బాధ్యతలు చేపట్టారు. కర్నూలు సంతోష్‌నగర్‌లోని లోకాయుక్త కార్యాలయంలో లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. జిఒ ఎంఎస్ నం15 ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపలోకాయుక్తగా ఆమె నియమితులయ్యారు.

నేడు ఎయిమ్స్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంగళగిరిలోని ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్ర మోడీ నేడు (ఆదివారం) జాతికి అంకితం చేయనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజ్‌కోట్ నుండి ప్రధాని ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ ఎమ్‌టి కృష్ణబాబు శనివారం ఎయిమ్స్ పరిపాలనా భవన్‌లో సమీక్షించారు. ఎయిమ్స్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.233 కోట్లతో 9 సిసిబిలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రాజెక్టు విలువ రూ.1618.23కోట్లు కాగా, 183.11 ఎకరాల్లో 960 పడకలతో నిర్మించారు. 125 సీట్లతో కూడిన వైద్య కళాశాల ఎయిమ్స్‌లో ఉందని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి, కమిషనరు జె.నివాస్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ నిధి కేసర్వాని, ఎయిమ్స్ డైరెక్టర్ మధబానందకర్, ఎన్‌హెచ్ఎం ఎస్‌పిఎం డాక్టర్ దుంపల వెంకట రవికిరణ్, కల్నల్ శశికాంత్, ఎయిమ్స్ డీన్ ఎకడమిక్స్ డాక్టర్ రాజశేఖరమోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత థామస్ పాల్గొన్నారు.

వైసిపి వణుకుతోంది

- టిడిపి నేతలు నక్కా, బొండా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన పార్టీల అధినేతలు ఉమ్మడి అభ్యర్థుల జాబితా ప్రకటించడంతో వైసిపి నేతల్లో వణుకు మొదలైందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. తమ పొత్తు ప్రకటించినప్పటి నుంచి వైసిపి నేతలు ఎందుకంతగా మితిమీరి స్పందిస్తున్నారో తెలియడం లేదన్నారు. 175 స్థానాలు గెలుస్తామని గొప్పలు చెబుతున్న ఆ పార్టీ నేతలకు ఎందుకంత భయమని నక్కా ఆనందబాబు ప్రశ్నించారు. వైసిపి అధినేత జగన్ ఇప్పటికీ పూర్తిగా ఒక్క స్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదని తెలిపారు. ప్రకటించిన వారంతా ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లే అని జగనే చెప్పారని తెలిపారు. 80 సీట్లు ప్రకటించడానికే వైసిపి కల్లోలమైందని, తాము 99 స్థానాలను ఒకేసారి ప్రకటించామని పేర్కొన్నారు. మొదటి జాబితాలోనే టిడిపి ఎస్‌సిలకు అగ్ర తాంబూలం వేసిందని ఆ పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య మరో ప్రకటనలో తెలిపారు.

అద్దంకి సభకు 'సిద్ధం' కావాలి

- రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

నెల్లూరు ప్రతినిధి: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్లలో నిర్వహించే సిద్ధం సభకు పెద్ద ఎత్తున తరలొచ్చి విజయవంతం చేయాలని వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కోరారు. నెల్లూరులోని వైసిపి కార్యాలయంలో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ముఖ్య నేతలతో ఆయన శనివారం భేటీ అయ్యారు. మార్చి 3న జరిగే సిద్ధం సభ ఏర్పాట్లపై చర్చించారు. ఇప్పటి వరకు బీమిలి, ఏలూరు, రాప్తాడు సభలను మించి మేదరమెట్ల సభ నిర్వహించాలన్నారు. సుమారు 15 లక్షల మందితో సభ నిర్వహిస్తున్నామని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రీజినల్ కో -ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది అయితే చాలు!

- దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ల అర్హతలపై హైకోర్టు తీర్పు

అమరావతి :దేవాదాయ ధర్మాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ల నియామకం కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు విధిగా మూడేళ్లపాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయాలన్న నిబంధనను హైకోర్టు రద్దు చేసింది. అసిస్టెంట్ కమిషనర్ కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా మూడేళ్ల పాటు హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఉండాలన్న నిబంధన చట్ట విరుద్ధమని తీర్పు చెప్పింది. చట్టంలోని సెక్షన్ 4(5) (ఏ) ప్రకారం హైకోర్టులో కనీసం మూడేళ్లు న్యాయవాదిగా ఉంటే సరిపోతుందని తీర్పులో పేర్కొంది. దీనికి వ్యతిరేకంగా సర్వీసు నిబంధనల్లో రూల్ 3(5)(1) మాత్రం మూడేళ్ల పాటు న్యాయవాది ప్రాక్టీస్ చేయాలనడం సరికాదని స్పష్టం చేసింది. బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదుచ చేసుకుని మూడేళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందర్రావు ధర్మాసనం శుక్రవారం తీర్పు చెప్పింది.

ఆశావహుల ఆగ్రహం

టిడిపికి పలువురి రాజీనామా

ప్రజాశక్తి- యంత్రాంగం

టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో టికెట్ ఆశించి భంగపడిన వారు, వారి అనుయాయులు రాష్ట్రంలో కొన్నిచోట్ల నిరసనలకు దిగారు. పలువురు టిడిపి నాయకులు రాజీనామా చేశారు. వారిలో మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి అభ్యర్థుల ప్రకటన అనంతరం నాలుగు నియోజకవర్గాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. 14 నియోజకవర్గాలకుగానూ తొమ్మిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఇందులో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం టికెట్ సవితమ్మకు ఖరారు చేయడంపై టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి మద్దతుదారులు నిరసనలు తెలిపారు. పెనుకొండ పార్టీ కార్యాలయం వద్ద టిడిపి ఫ్లెక్సీలను తగులబెట్టారు. కల్యాణదుర్గం టికెట్టును అమిలినేని సురేంద్రబాబుకు టిడిపి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు మద్దతుదారులు ఆ పార్టీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. స్థానికేతరునికి టికెట్టు ఖరారు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శింగనమలకు నియోజకవర్గం టికెట్టు బండారు శ్రావణికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ముంటిమడుగు కేశవరెడ్డి మద్దతుదారులు టిడిపి అనంతపురం కార్యాలయంపైకి రాళ్లు రువ్వారు. ఆ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. అనకాపల్లి అసెంబ్లీ టికెట్‌ను పొత్తులో భాగంగా జనసేన పార్టీ నుంచి కొణతాల రామకృష్ణకు కేటాయించడంపై టిడిపి మాజీ ఎమ్మెల్యే పీలా అనుయాయులు నిరసన తెలిపారు. పీలాకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయించి గెలిపిస్తామని ప్రకటించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం టికెట్‌ను పి.గణబాబుకు కేటాయించడంతో టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పాసర్ల ప్రసాద్ రాజీనామా చేశారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం టిడిపి టికెట్‌ను కొండపల్లి శ్రీనివాస్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి, గుంటూరు, మచిలీపట్నం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు ప్రకటించారు. ఆయనతో పాటు పలువురు మండల స్థాయి నాయకులు కూడా రాజీనామాలు చేశారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె టికెట్‌ను టిడిపి అధిష్టానం జయచంద్రారెడ్డికి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అనుచరులు బి.కొత్తకోట, తంబళ్లపల్లెలో నిరసన తెలిపారు. టిడిపికి పలువురు బూత్ కమిటీ మెంబర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, శంకర్ అభిమానులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాయచోటి టికెట్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అనుచరులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. వారిలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, తొమ్మిది మంది సర్పంచులు ఉన్నారు.



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ జెండాలు, కరపత్రాలను దహనం చేస్తున్న పార్థసారథి మద్దతుదారులు

కుప్పకూలిన మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ

కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం టికెట్‌ను కాగిత కృష్ణప్రసాద్‌కు టిడిపి కేటాయించింది. ఈ టికెట్ ఆశించిన టిడిపి నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ ఈ విషయం తెలిసి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కృత్తివెన్ను మండలం చినపాండ్రాక గ్రామ పర్యటనలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయనను అనుచరులు పాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, చికిత్స అనంతరం కోలుకున్నారు.

అనుచరులతో దేవినేని ఉమా సమావేశం

తొలి జాబితాలో తన పేరు లేకపోవడంతో మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి దేవినేని ఉమా మహేశ్వరరావు తన అనుచరులతో సమావేశమ య్యారు. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారోనని ఉత్కంఠ నెలకొంది.

జనసేన నాయకుడు పాటంశెట్టి నిరసన పాదయాత్ర

పొత్తులో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ టికెట్టును టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకు కేటాయించడంతో ఆ టికెట్ ఆశించిన జనసేన పార్టీ నాయకులు పాటంశెట్టి సూర్యచంద్ర నిరసన తెలిపారు. తన కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి కిర్లంపూడి మండలం గోనాడ నుంచి గోకవరం మండలం పాదయాత్ర నిర్వహించారు.



సింహాద్రి శివారెడ్డి వర్ధంతి సభలో మాట్లాడుతున్న వి వెంకటేశ్వర్లు

బిజెపిని, దాని మద్దతుదార్లను ఓడించండి

సింహాద్రి శివారెడ్డి వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-మంగళగిరి (గుంటూరు జిల్లా)

మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదకరమని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని, దానికి మద్దతుదార్లను ఓడించడానికి సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు కోరారు. గుంటూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సింహాద్రి శివారెడ్డి ఏడవ వర్ధంతి సభను శనివారం మంగళగిరిలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా వక్తలు శివారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ.. సింహాద్రి శివారెడ్డి తన జీవితాంతం కార్మిక, కర్షక ప్రయోజనాల కోసం పోరాటాలు చేశారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బిజెపిని ఓడించడానికి కృషి చేయడమే శివారెడ్డికి అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న అన్ని రాజ్యాంగ వ్యవస్థలు ధ్వంసమయ్యాయని అన్నారు. మరోసారి బిజెపి అధికారానికి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం, స్వాతంత్రం అనే పదాలు ఉండవని తెలిపారు. ప్రజా ధనాన్ని లూటీ చేసి కార్పొరేట్లకు అప్పగిస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి భజన చేస్తున్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అనుకూలంగా ఉన్న పార్టీలను ఓడించాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం శివారెడ్డి పోరాటం చేశారని తెలిపారు. అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని చెప్పారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం.రవి, నాయకులు శివశంకర్, కమలాకర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శిరోముండనం బాధితులకు న్యాయం చేయాలి

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-రామచంద్రపురం (తూర్పుగోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం శిరోముండనం కేసులో బాధితులకు న్యాయం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. శిరోముండనం కేసులో ప్రధాన సాక్షి కోటిరాజు ఇటీవల దీర్ఘకాలిక వ్యాధితో మృతి చెందారు. ఆయన భార్య నాగమణి, కుటుంబ సభ్యులను మాల్యాద్రి శనివారం పరామర్శించారు. దళితుడైన చినరాజుకు 28 ఏళ్ల క్రితం శిరోముండనం చేశారన్నారు. అప్పటి నుంచి ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, న్యాయస్థానాలు స్పందించి కేసు విచారణకు సహకరించాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట దళిత సంఘాల సీనియర్ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, కెవిపిఎస్ కాకినాడ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, శిరోముండనం బాధితులు చల్లపూడి పట్టాభి రామయ్య, వి.రామకృష్ణ, సిపిఎం నాయకులు నూకల బలరాం తదితరులు పాల్గొన్నారు.



కోటిరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాల్యాద్రి తదితరులు

తొలి జాబితాలో సీనియర్లకు దక్కని చోటు

పొత్తుల తిప్పలతో ప్రకటించని టిడిపి అధినేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో టిడిపి సీనియర్ నాయకులకు టిక్కెట్లు దక్కలేదు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గంటా శ్రీనివాసరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, మండలి బుద్ధప్రసాద్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వంటి నేతలను ప్రకటించలేదు. దీంతో ఈ నేతలంతా అసహనానికి గురయ్యారు. పొత్తులో భాగంగా కొంతమందికి కేటాయించకపోగా, ఇంటిపోరు ఉండడంతో మరికొంతమందికి మొండిచేయి చూపాల్సి వచ్చిందని పార్టీ నేతలు అంటున్నారు. ఎచ్చెర్ల నుంచి కలిశెట్టి అప్పలనాయుడు పోటీ పడటంతో కిమిడి కళా వెంకట్రావుకు జాబితాలో చోటు దక్కలేదు. రాజమండ్రి రూరల్ సీటును జనసేన కూడా కోరడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేగా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి ప్రకటించలేదు. గంటా శ్రీనివాసరావును చీపురుపల్లి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణపై పోటీ చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అయితే దీనిపై గంటా నిర్ణయం తీసుకోకపోవడంతో ఆపాల్సి వచ్చింది. మాజీమంత్రి బండారు సత్యనారాయణ పెందుర్తి నుంచి సీటు ఆశిస్తు న్నారు. అయితే ఈ సీటును పొత్తులో భాగంగా జనసేనకు ఇస్తారా అనే ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ సీటును పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిం చే అవకాశం ఉండటంతో మండలి బుద్ధప్రసాద్ పేరు రాలేదంటున్నారు. మైలవరం నుంచి ప్రస్తుత సిట్టింగ్ వైసిపి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు కేటాయించే ఆలోచన అధినాయకత్వానికి ఉండటంతో మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేరు ప్రకటించలేదు. మైలవరం వసంతకు కేటాయిస్తే దేవినేనిని పెనమాలూరు నుంచి పోటీలో దించే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తెనాలి నుంచి జనసేన తరపున నాదెండ్ల మనోహర్‌కు కేటాయించారు. దీంతో ఆ సీటు ఆశించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొండిచేయి తప్పలేదు. వైసిపి నేత, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి త్వరలో పార్టీలో చేరనున్నారు. గురజాల అభ్యర్థిగా జంగాను దించాలనే ఆలోచన ఉండటంతో అక్కడ ఇన్‌చార్జ్‌గా ఉన్న యరపతినేని శ్రీనివాసరావుకు నిరాశ ఎదురైంది. అభ్యర్థుల సర్దుబాట్ల ప్రక్రియలో భాగంగా నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఆపారు. దీంతో అక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్న సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు తొలి జాబితాలో చోటుచేసుకోలేదు. వెంకటగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డిని ఆత్మకూరు నుంచి పోటీ చేయాలని పార్టీ భావిస్తోంది. ఆయన మాత్రం వెంకటగిరి నుంచి గానీ, సర్వేపల్లి నుంచి గానీ పోటీ చేస్తానని అధిష్టానంతో చెప్పినట్లు సమాచారం. దీంతో ఆయన పేరు కూడా జాబితాలో చోటు దక్కలేదు. వీరితోపాటు మాజీమంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పీతల సుజాత, సీనియర్ నాయకులు చింతమనేని ప్రభాకర్ వంటి నేతల పేర్లు ప్రకటించలేదు.

న్యాయవాదులకు స్వతంత్రత ముఖ్యం

- సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ
- కక్షిదారుల ప్రయోజనాలు నెరవేర్చేలా కోర్టులు పనిచేయాలి : హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

న్యాయవ్యవస్థ స్వతంత్రతతోపాటు న్యాయవాద వృత్తిపరంగా స్వతంత్రత కలిగి ఉండడం ముఖ్యమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. న్యాయవాదులు ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక గ్రూపులుగా విడిపోవడం బార్ అసోసియేషన్‌ను బలహీనం చేస్తుందని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో రూ.31.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోర్టు భవనాల సముదాయానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌తో కలిసి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ నరసింహ మాట్లాడుతూ జిల్లా కోర్టులపై దృష్టి సారిస్తున్నామని, రాజ్యాంగ మౌలిక స్వరూపంలో జిల్లా కోర్టులు కూడా భాగమేనని ఇటీవల తాను ఒక తీర్పు సందర్భంగా పేర్కొన్నట్టు చెప్పారు. జిల్లా కోర్టులను బలోపేతం చేయడం, వాటిలో ఆధునిక వసతులు కల్పిస్తే కొత్తగా ఈ వృత్తిలోకి వచ్చే న్యాయవాదులను జిల్లా కోర్టులకు ఆకర్షించగలమని అన్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయాధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. కక్షిదారు ప్రయోజనాలను నెరవేర్చేలా కోర్టులు పని చేయాలని సూచించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గా ప్రసాదరావు మాట్లాడుతూ... ఈ ప్రాంత కోర్టుల్లో భూతగాదాలకు సంబంధించిన కేసులే అధికంగా వచ్చేవని పేర్కొన్నారు. జిల్లా పోర్టు ఫోలియో జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి, అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలకష్ణశర్మ, తదితరులు పాల్గొన్నారు.



కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన చేస్తున్న న్యాయమూర్తులు

వికెపి డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అనుభవం, అవగహన లేని డ్రైవర్ల కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో విఐపిలు మృతిచెందడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఎఎస్, ఐపిఎస్‌లతో పాటు ప్రభుత్వంలో కీలకమైన వారి కారు డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దీనిపై త్వరలోనే అధికారికంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. అన్నిరకాల పరీక్షలు పాసైతేనే విఐపిల డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో విలేకరులతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఎంపిక చేసిన డ్రైవర్లనే నియమించుకోవాలని సూచించారు.. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామన్న హామీని త్వరలోనే అమలు చేస్తామన్నారు. కులగణన విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందనీ, బీహార్ తరహాలో దాన్ని అమలు చేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. ఇళ్ల సమస్యపై త్వరలో అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. లిక్కర్ కేసులో కవితకు నోటీసులు ఇవ్వడం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు.

టిడిపి - జనసేన కూటమి అభ్యర్థులు వీరే..

టిడిపి అభ్యర్థులు : 94 మంది

సంఖ్య	నియోజకవర్గం పేరు	అభ్యర్థి పేరు
1.	ఇచ్ఛాపురం	బెందాళం అశోక్
2..	టెక్కలి	కింజరాపు అచ్చెన్నాయుడు
3.	ఆముదాలవలస	కూన రవికుమార్
4.	రాజాం (ఎస్‌సి)	కోండ్రు మురళీమోహన్
5.	కురుపాం (ఎస్‌టి)	తోయక జగదీశ్వరి
6.	పార్వతీపురం (ఎస్‌టి)	బోనెల విజయ్
7.	సాలూరు (ఎస్‌టి)	గుమ్మడి సంధ్యారాణి
8.	బొబ్బిలి	రంగారావు (బేబి నాయన)
9.	గజపతినగరం	కొండపల్లి శ్రీనివాస్
10.	విజయనగరం	పి.అధితి విజయలక్ష్మి గజపతిరాజు
11.	విశాఖ తూర్పు	వెలగపూడి రామకృష్ణబాబు
12.	విశాఖ పశ్చిమ	పిజివిఆర్‌నాయుడు(గణబాబు)
13.	అరకు వ్యాలీ (ఎస్‌టి)	సియారి దొన్నుదొర
14.	పాయకరావుపేట	వంగలపూడి అనిత
15.	నర్సీపట్నం	చింతకాయల అయ్యన్నపాత్రుడు
16.	తుని	యనమల దివ్య
17.	పెద్దాపురం	నిమ్మకాయల చినరాజప్ప
18.	అనపర్తి	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
19.	ముమ్మిడివరం	దాట్ల సుబ్బరాజు
20.	పి గన్నవరం (ఎస్‌సి)	ఎస్.(మహాసేన) రాజేష్‌కుమార్
21.	కొత్తపేట	బండారు సత్యానందరావు
22.	మండపేట	వేగుళ్ల జోగేశ్వరరావు
23.	రాజమండ్రి సిటీ	ఆదిరెడ్డి వాసు
24.	జగ్గంపేట	జ్యోతుల వెంకటప్పారావు (నెహ్రూ)
25.	అచంట	పితాని సత్యనారాయణ
26.	పాలకొల్లు	నిమ్మల రామానాయుడు
27.	ఉండి	మంతెన రామరాజు
28.	తణుకు	అరిమిల్లి రాధాకృష్ణ
29.	ఏలూరు	బడేటి రాధాకృష్ణ
30.	చింతలపూడి (ఎస్‌సి)	సొంగా రోషన్
31.	తిరువూరు (ఎస్‌సి)	కొలికపూడి శ్రీనివాస్
32.	నూజివీడు	కొలుసు పార్థసారథి
33.	గన్నవరం	యార్లగడ్డ వెంకట్రావు
34.	గుడివాడ	వెనిగండ్ల రాము
35.	పెడన	కాగిత కృష్ణప్రసాద్
36.	మచిలీపట్నం	కొల్లు రవీంద్ర
37.	పామర్రు (ఎస్‌సి)	వర్లకుమార్ రాజా
38.	విజయవాడ సెంట్రల్	బొండా ఉమామహేశ్వరరావు
39.	విజయవాడ ఈస్ట్	గద్దె రామ్మోహన్ రావు
40.	నందిగామ (ఎస్‌సి)	తంగిరాల సౌమ్య
41.	జగ్గయ్యపేట	శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య)
42.	తాడికొండ (ఎస్‌సి)	తెనాలి శ్రావణ్‌కుమార్
43.	మంగళగిరి	నారా లోకేష్
44.	పొన్నూరు	ధూళిపాళ్ల నరేంద్రకుమార్
45.	వేమూరు (ఎస్‌సి)	నక్కా ఆనంద్‌బాబు
46.	రేపల్లె	అనగాని సత్యప్రసాద్
47.	బాపట్ల	వేగేశ్న నరేంద్రవర్మ
48.	ప్రత్తిపాడు (ఎస్‌సి)	బూర్ల రామాంజనేయులు
49.	చిలకలూరిపేట	ప్రత్తిపాటి పుల్లారావు
50.	సత్తెనపల్లి	కన్నా లక్ష్మీనారాయణ
51.	వినుకొండ	జివి ఆంజనేయులు
52.	మాచర్ల	జూలకంటి బ్రహ్మానందరెడ్డి
53.	యర్రగొండపాలెం (ఎస్‌సి)	గూడూరి ఎరిక్షన్ బాబు
54.	పర్చూరు	ఏలూరి సాంబశివరావు
55.	అద్దంకి	గొట్టిపాటి రవికుమార్
56.	సంతనూతలపాడు (ఎస్‌సి)	బి.నిరంజన్ విజయ్‌కుమార్
57.	ఒంగోలు	దామచర్ల జనార్దన్ రావు
58.	కొండపి	డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి
59.	కనిగిరి	ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
60.	కావలి	కావ్య కృష్ణారెడ్డి
61.	నెల్లూరు సిటీ	పి నారాయణ
62.	నెల్లూరు రూరల్	కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
63.	గూడూరు (ఎస్‌సి)	పాశం సునీల్‌కుమార్
64.	సూళ్లూరుపేట (ఎస్‌సి)	నెలవల విజయ్‌శ్రీ
65.	ఉదయగిరి	కాకర్ల సురేష్
66.	కడప	రెడ్డప్పగారి మాధవీరెడ్డి
67.	రాయచోటి	మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి
68.	పులివెందుల	మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
69.	మైదుకూరు	పుట్టా సుధాకర్ యాదవ్
70.	ఆళ్లగడ్డ	భూమా అఖిలప్రియా రెడ్డి
71.	శ్రీశైలం	బుడ్డా రాజశేఖర్ రెడ్డి
72.	కర్నూలు	టిజి భరత్
73.	పాణ్యం	గౌరు చరితారెడ్డి
74.	నంద్యాల	ఎన్ఎండి ఫరూక్
75.	బనగానపల్లె	బిసి జనార్దన్ రెడ్డి
76.	డోన్	కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి
77.	పత్తికొండ	కెఇ శ్యాంబాబు
78.	కోడుమూరు	బొగ్గుల దస్తగిరి
79.	రాయదుర్గం	కాల్వ శ్రీనివాసులు
80.	ఉరవకొండ	పయ్యావుల కేశవ్
81.	తాడిపత్రి	జెసి అస్మిత్ రెడ్డి
82.	సింగనమల (ఎస్‌సి)	బండారు శ్రావణిశ్రీ
83.	కళ్యాణదుర్గం	అమిలినేని సురేంద్రబాబు
84.	రాప్తాడు	పరిటాల సునీత
85.	మడకశిర (ఎస్‌సి)	ఎంఇ సునీల్‌కుమార్
86.	హిందూపురం	నందమూరి బాలకృష్ణ
87.	పెనుగొండ	సవిత
88.	తంబళ్లపల్లి	జయచంద్రారెడ్డి
89.	పీలేరు	నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి
90.	నగరి	గాలి భానుప్రకాష్
91.	గంగాధర్ నెల్లూరు (ఎస్‌సి)	విఎం థామస్
92.	చిత్తూరు	గురజాల జగన్మోహన్
93.	పలమనేరు	ఎన్ అమర్నాథ్ రెడ్డి
94.	కుప్పం	నారా చంద్రబాబు నాయుడు

జనసేన అభ్యర్థులు : ఐదుగురు

సంఖ్య	నియోజకవర్గం పేరు	అభ్యర్థి పేరు
95.	తెనాలి	నాదెండ్ల మనోహర్
96.	నెలిమర్ల	లోకం మాధవి
97.	రాజానగరం	బత్తుల బలరామకృష్ణ
98.	కాకినాడ రూరల్	పంతం నానాజీ
99.	అనకాపల్లి	కొణతాల రామకృష్ణ

ముస్లిం సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తాం

- మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితితో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లింలకు వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబును మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు ఉండవల్లిలోని ఆయన నివాసంలో శనివారం కలిశారు. సమితి ప్రచురించిన 'తిరస్కార పత్రం జగ్గూభాయి రిపోర్ట్ కార్డ్ 2019-2024' ను చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉందని, వారిపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను మాఫీ చేస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికే తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని నిర్ణయించినట్లు సమితి నేతలు చంద్రబాబుకు తెలిపారు. ముస్లిం హక్కుల కోసం పోరాడుతున్న తమపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధిస్తోందని పేర్కొన్నారు. పరిరక్షణ సమితి అధ్యక్షులుగా ఎన్నికైన ఫారూక్ షిబ్లీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

పవన్ ఎవరిమీద యుద్ధం చేస్తాడు? : సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తాడో కూడా చెప్పుకోలేని దుస్థితిలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఉన్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 24 సీట్లతో పవన్‌కళ్యాణ్ ఎవరి మీద యుద్ధం చేస్తాడు? ఈ మాత్రం దానికి టిడిపి ఓవర్‌యాక్షన్ పదవి తీసుకుంటే పోలా? అని ఆయన అన్నారు. ఆ 24 సీట్లను కూడా చంద్రబాబే డిసైడ్ చేసి, అభ్యర్థులను కూడా చంద్రబాబు పెట్టిన వారే ఉంటారేమోనని సజ్జల వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఒ పక్క బిజెపితో పొత్తు పెట్టుకోవాలని ఆత్రం పడుతున్నారని, మరో వైపు పవన్‌కళ్యాణ్ పూర్తిగా మింగేశాడన్నారు. పొత్తు కోసం బిజెపిలో ఆయన ఏజెంట్ల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

ఒకే పార్లమెంట్ పరిధిలో వద్దు

- ఉద్యోగుల బదిలీలపై ఇసి ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికల నేపథ్యంలో సొంత జిల్లాలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులను జిల్లా బదిలీల పేరుతో అదే పార్లమెంటరీ పరిధిలో నియమించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ మేరకు శనివారం ఇసి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పక్క జిల్లాల్లో అధికారులను బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే జరిగిన బదిలీలకు కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపింది.

తిరుమల కొండపై రద్దీ

- 20 కంపార్టుమెంట్లలో వేచి ఉన్న యాత్రికులు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలకు శ్రీవారి యాత్రికుల రద్దీ కొనసాగుతుంది. శ్రీవారి దర్శనం కోసం 20 కంపార్టుమెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని వారికి 15 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు. 64 వేల మంది యాత్రికులు శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. 22 వేల మంది తలనీలాలు సమర్పించారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. మూడు కోట్లకు పైగా వచ్చిందని అధికారులు పేర్కొన్నారు.



సిఐటియు విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు



సిఐటియు రాష్ట్ర నాయకులు టివి రమణను ఇంటి వద్ద నిర్బంధించిన పోలీసులు

'మిమ్స్' ఉద్యోగుల పోరాటంపై నిర్బంధం

- సిఐటియు నాయకుల సహా పలువురు అరెస్టు
- డిసిఎల్ కార్యాలయాన్ని ముట్టడించిన ఉద్యోగులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

తమ సమస్యలపై పోరాడుతున్న మిమ్స్ (మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఉద్యోగులపైనా, వారికి అండగా నిలిచిన సిఐటియు నాయకులపైనా పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. 16 మందిని అరెస్టు చేసి నెల్లిమర్ల, డెంకాడ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇద్దరిని గృహనిర్బంధంలో ఉంచారు. జనవరి నెల వేతనం, బకాయి ఉన్న ఏడు డిఎలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ గత 24 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో మిమ్స్ ఉద్యోగులు పోరాడుతున్నారు. అయినా, కార్మిక శాఖాధికారులు చర్చలు ఏర్పాటు చేయకపోవడం, యాజమాన్యానికి కొమ్ము కాయడంతో శనివారం డిసిఎల్ కార్యాలయం ముట్టడి తలపెట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు పలువురు సిఐటియు నాయకులతోపాటు మిమ్స్ ఉద్యోగుల ఇళ్లను తెల్లవారుజామున నాలుగు గంటలకే చుట్టుముట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణను అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. తనకు ఆరోగ్య బాగోలేదని చెప్పడంతో గృహనిర్బంధంలో ఉంచారు. ఉదయం పది గంటల సమయంలో కార్యకర్తలతో జరగాల్సిన అత్యవసర సమావేశంలో పాల్గొనేందుకు తోటపాలెంలోని కార్యాలయానికి బయలుదేరిన ఆయనను వెంబడించారు. పార్టీ కార్యాలయంలోకి చొరబడి మరీ తమ్మినేనిని అరెస్టు చేసి జీపులో స్టేషన్‌కు తరలించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు టివి రమణను ఇంటి నుంచి బయటకు రానీయలేదు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. నిరసన కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న మిమ్స్ ఉద్యోగులను దొరికిన వారిని దొరికినట్టు ఇళ్ల వద్ద, బయట అరెస్టు చేసి డెంకాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ మిగతా ఉద్యోగులంతా డిసిఎల్ కార్యాలయం వద్దకు చేరుకొని బైఠాయించారు. అధికారులు స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సజీవ జ్ఞాపకాల పందిరి ఫొటోగ్రఫీ

ఎఎన్‌యు ఉపకులపతి పి రాజశేఖర్

ప్రజాశక్తి ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

మన కళ్ల ముందు ఎన్నో జ్ఞాపకాలను సజీవంగా ఉంచేదే ఫొటోగ్రఫీ అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ (ఎఎన్‌యు) ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని ఫొటోగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు తీసిన ఫొటోలతో యూనివర్సిటీలో శనివారం ప్రత్యేకంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దీనిని రాజశేఖర్ ప్రారంభించి మాట్లాడారు. విభిన్న అభిరుచి గల రంగం ఫొటోగ్రఫీ అని అన్నారు. ఏ స్థాయిలో వారైనా ఫొటోలకు ఫిదా అవుతారని తెలిపారు. విద్యార్థులే చిత్రకారులుగా వివిధ ప్రదేశాలలో ఫొటోలు తీసి వాటిని ప్రదర్శించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు ఫొటోగ్రఫీ ఒక వేదిక అవుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన చిత్రాలను తిలకించిన ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్.స్వరూపారాణి, ఫొటోగ్రఫీ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత, అధ్యాపకులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ జె.మధుబాబు, ఫొటోగ్రఫీ అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌లో ఫోటోలను తిలకిస్తున్న విసి తదితరులు

ఎంపి రఘురామ కృష్ణంరాజు రాజీనామా

- సిఎం జగన్‌కు లేఖ

ప్రజాశక్తి - భీమవరం

నరసాపురం ఎంపి కనుమూరి రఘురామ కృష్ణంరాజు వైసిపికి శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. లేఖలో ముఖ్యమంత్రిపై ఘాటు విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి జగన్ తన పట్ల గజినీలా వ్యవహరించారని, అనర్హత వేటు వేయాలని ఎంతో ప్రయత్నం చేశారని, ఏమీ ఫలించలేదని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో మనమిద్దరం తేల్చుకునే సమయం ఆసన్నమైందంటూ ఘాటుగా విమర్శించారు. గత ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ స్థానం నుంచి వైసిపి తరపున రఘు రామకృష్ణంరాజు పోటీ చేసి గెలుపొందారు. కొన్నాళ్ల తర్వాత వైసిపితో విభేదించిన ఆయన రెబల్ ఎంపిగా మారి ప్రభుత్వ విధానాలు, ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు చేస్తూ వచ్చారు. దీంతో రఘురామను సొంత గడ్డపై అడుగుపెట్టనీయకుండా సామ, దాన దండోపాయాలను వైసిపి ప్రయోగించింది. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల పాటు ఆయన ఢిల్లీకే పరిమితమయ్యారు. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతికి వచ్చారు. దీనిలో భాగంగా తాను వైసిపికి ఫిబ్రవరిలో రాజీనామా చేస్తానని అప్పట్లో ప్రకటించారు. ఈ నేపథ్యంలో వైసిపికి రాజీనామా చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు.

27న విజయవాడ ధర్నాకు వెళ్లొద్దు

- యుటిఎఫ్ నేతలకు పోలీసుల నోటీసులు

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమగోదావరి జిల్లా)

ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి, ఎపిజిఎల్ఐ, పిఎఫ్, తదితర ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరుతూ విజయవాడలో ఈ నెల 27న జెఎసి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను అడ్డుకోవడానికి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది. ధర్నాకు వెళ్లవద్దంటూ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో యుటిఎఫ్ నేతలకు పోలీసులు శనివారం నోటీసులు అందజేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మార్కండేయులు, నరసాపురం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్‌కుమార్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాణిక్యాలరావు, చంద్రకుమార్ నోటీసులు ఇచ్చారు. హక్కులను సాధించుకోవడం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఇటువంటి నోటీసులు జారీ చేయడం దారుణమని, ప్రభుత్వం ధర్నాలు జరగకుండా అడ్డుకోవడం సరికాదని యుటిఎఫ్ నాయకులు ఎం.మార్కండేయులు తెలిపారు. అరెస్టులను యుటిఎఫ్ నరసాపురం మండల శాఖ పక్షాన ఖండిస్తున్నామని తెలిపారు.



యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్‌కు నోటీసులు అందిస్తున్న పోలీసులు

పవన్ పోటీ చేసేదెక్కడ ? : మంత్రి రోజా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'జనసేన అధినేత పవన్ కల్యాణ్ పొలిటికల్‌గా పనికిరాడు' అని రాష్ట్ర మంత్రి రోజా విమర్శించారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ...టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 94 నియోజకవర్గాల్లో మంగళగిరి నుంచి నారా లోకేష్, హిందూపురం నుంచి బాలకృష్ణ, కుప్పం నుంచి చంద్రబాబు నాయుడు, టెక్కలి నుంచి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్లు ఉన్నాయని, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటి వరకూ కనీసం సొంత నియోజకవర్గం ఎంపిక చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జనసేన అధినేత సొంతంగా ఆలోచించి తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలను సంతోష పరచాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డి అత్యధిక సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు నైజం తెలుసుకొని, తనను నమ్ముకున్న వారికి న్యాయం చేసేందుకు పవన్ కల్యాణ్ కృషి చేయాలని హితవు పలికారు.

27న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్ర పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఒక రోజు పర్యటనకు ఈనెల 27న రాష్ట్రానికి రానున్నారు. విశాఖపట్టణం, విజయవాడ, ఏలూరుల్లోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. సాయంత్రం విజయవాడలోని ఓ హోటల్‌లో నిర్వహించనున్న స్టేట్ పార్లమెంటరీ బిజెపి కోర్ కమిటీ సమావేశంలోనూ, ఆ తరువాత ఏలూరులో కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారు. తిరిగి, . సాయంత్రం 7.10 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి బయలుదేరుతారు.

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు: పురందేశ్వరి

ఫ్యాన్ గుర్తుపై ఓటేశాలా వలంటీర్లు చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభలో చెప్పడం ఇసి నిబంధనలు ఉల్లంఘించడమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఎన్నికల నిర్వహణపై కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లను పోలింగ్ బూత్ ఏజెంట్లుగా ఉండాలని రెవిన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలు కూడా ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధమన్నారు. వీరి వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి తాను లేఖ రాసినట్లు పురందేశ్వరి తెలిపారు.

తాడేపల్లిగూడెం బహిరంగసభ నిర్వహణకు జనసేన, టిడిపి సమన్వయ కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగుదేశం, జనసేన పొత్తు కుదిరిన తర్వాత రెండు పార్టీలు కలిపి సంయుక్తంగా ఈనెల 28న తాడేపల్లిగూడెంలో బహిరంగ సభ నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు 6లక్షల మంది హాజరవుతారని రెండు పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఈ సభ తొలి ఎన్నికల సభగా మారనున్న నేపథ్యంలో సభను విజయవంతం చేసేందుకు రెండు పార్టీలు 10మంది సభ్యులతో సమన్వయకమిటీలను నియమించాయి.

ఈ మేరకు శనివారం జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. సభ్యులుగా టిడిపి నుంచి మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఎంవి సత్యనారాయణరాజు, జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ నాయకులు కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చాగంటి మురళీకృష్ణ, రత్నం అయ్యప్పలను నియమించారు. ఈ సభలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్, పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొననున్నారు.

జనసేన ప్రచార రథాలను ప్రారంభించిన నాగబాబు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రచార రథాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు శనివారం ప్రారంభించారు. మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ రథాలను సమకూర్చిన ఎన్ఆర్ఐ కొట్టే ఉదయ భాస్కర్‌ను అభినందించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయానికి దోహదపడాలని ప్రజలకు నాగబాబు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్ సోదరులు కొట్టే వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.



గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

రూ.11 లక్షల విలువైన గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - సబ్బవరం (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఇరువాడ సమీపంలో అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారి-16లో రూ.11 లక్షల విలువైన 42 గంజాయి ప్యాకెట్లు పోలీసులకు లభ్యమయ్యాయి. సిఐ పిన్నింటి రమణ ఆ కేసు వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రం పట్టంగ ప్రాంతం నుంచి అలహాబాద్‌కు ఓ కారులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలుతోంది. శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంతో కారు ఇరువాడ సమీపాన నిలిచిపోయింది. అక్కడకు చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులకు గంజాయి లభ్యమైంది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులలో సౌరవ్ యాదవ్ పట్టుబడ్డాడు. ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిత్య రాజ్‌పుత్ పరారయ్యాడు. ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడ్డ గంజాయిని సీజ్ చేశారు. నిందితులు మూడు నెంబర్ ప్లేట్లతో సంచరిస్తున్నట్టు సిఐ వెల్లడించారు.

1న థింకింగ్ పిక్చర్స్ బోర్డు భేటీ

- బోనస్ ఇష్యూ, స్టాక్ విభజన..!

ముంబయి : ప్రముఖ అంతర్జాతీయ వినోద రంగ సంస్థ థింకింగ్ పిక్చర్స్ లిమిటెడ్ బోర్డు సమావేశం మార్చి ఒక్కటో తేదిన జరగనున్నట్లు ప్రకటించింది. ఇందులో బోనస్ ఇష్యూ, స్టాక్ విభజన పరిశీలిస్తోందని సమాచారం. ఇప్పటికే ఉన్న వాటాదారులకు రివార్డ్‌తో పాటు, బోనస్, స్టాక్ స్ప్లిట్ కంపెనీలో లిక్విడిటీని పెంచనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. కంపెనీ బలమైన ఆర్థిక పనితీరు మరియు వాటాదారులకు విలువను తిరిగి ఇవ్వాలనే నిబద్ధతతో ఉన్నామని థింకింక్‌పిక్చర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ విమల్ కుమార్ లాహోటి తెలిపారు.

THINKINK PICTUREZ

ఎఆర్‌సిలకు రూ.1.6 లక్షల కోట్ల ఎన్‌పిఎలు

- మొండి బాకీలు 9% పెరగొచ్చు
- క్రిసిల్ రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : బ్యాంక్‌లు, విత్త సంస్థలు తమ మొండి బాకీలను వసూలు చేయలేక అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎఆర్‌సి)లకు అప్పగించే ఆస్తులు పెరగొచ్చని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్, పారిశ్రామికవేత్తల సంఘం అసోచామ్ సంయుక్త నివేదికలో అంచనా వేశాయి. 2024 మార్చి ముగింపు నాటికి ఎఆర్‌సిల ఎయుఎం 8-9 శాతం పెరిగి రూ.1.5 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25 ముగింపు నాటికి మరో 5-8 శాతం పెరిగి రూ.1.6 లక్షల కోట్లుగా నమోదయ్యే అవకాశాలున్నాయి. 2023 మార్చి నాటికి ఎఆర్‌సిలకు చేరిన మొండి బాకీల ఆస్తుల విలువ రూ.1.38 లక్షల కోట్లుగా ఉంది. ఇవి ప్రతీ ఏడాది పెరుగుతూ పోవడం బ్యాంక్‌ల్లో కలవరాన్ని కలిగిస్తోంది.

2022-23లో ఈ రంగం ఏకంగా 17 శాతం ఎగిసిందని క్రిసిల్-అసోచామ్ రిపోర్ట్ తెలిపింది. ఆ ఏడాది బ్యాంక్‌ల నుంచి బడా ఎన్‌పిఎ పద్దులు ఎఆర్‌సికి చేరాయి. 2017-18 మార్చి ముగింపు నాటికి బ్యాంకింగ్ రంగంలో ముఖ్యంగా కార్పొరేట్లకు సంబంధించిన స్థూల నిరర్థక ఆస్తులు భారీగా చోటు చేసుకున్నాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌బిఎఫ్‌సిలు, రియల్ ఎస్టేట్ ఫైనాన్స్ రంగాలు అధిక ఒత్తిడికి గురైయ్యాయి. రాబోయే రోజుల్లో కార్పొరేట్ల ఎన్‌పిఎల్లో కొంత తగ్గుదల చోటు చేసుకోవచ్చని క్రిసిల్ అంచనా వేసింది.



ఫిట్‌నెస్ బాండ్‌లోకి మళ్లీ సామ్‌సంగ్

- గెలాక్సీ ఫిట్3 ఆవిష్కరణ

గురుగావ్ : సామసంగ్ ఎలక్ట్రానిక్స్ మళ్లీ ఫిట్‌నెస్ బాండ్‌లోకి ప్రవేశించింది. కొత్తగా గెలాక్సీ ఫిట్3ని ఆవిష్కరించడం ద్వారా ఈ మార్కెట్‌పై దృష్టి పెట్టింది. ఇది తమ అధునాతన ఆరోగ్య పర్యవేక్షణ సాంకేతికతకు నిదర్శనమని తెలిపింది. ఇది విస్తృత స్థాయి డిస్‌ప్లేతో అల్యూమినియం బాడీని కలిగి ఉందని పేర్కొంది. వినియోగదారులు తమ ఆరోగ్యం, రోజువారీ వ్యాయామాల నుండి ప్రశాంతమైన నిద్ర వరకు ట్రాక్ చేయడానికి అనుమతిస్తుందని తెలిపింది. 13 రోజుల బ్యాటరీ కాలం కలిగిన ఫిట్‌నెస్ బాండ్ ధరను రూ. 4,499గా నిర్ణయించినట్లు వెల్లడించింది.



సెంచురీ మ్యాట్రెసెస్ నుంచి క్యు-జెల్ వేరియంట్లు

హైదరాబాద్ : ప్రముఖ పరుపుల కంపెనీ సెంచురీ మ్యాట్రెసెస్ కొత్తగా క్యూసెన్స్ టెక్నాలజీ ఆధారితమైన క్యూ-జెల్ మ్యాట్రెస్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. క్యు-జెల్ లగ్జరీ, క్యు-జెల్ కంఫర్ట్ పేరుతో రెండు వేరియంట్లను ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఇవి కంఫర్ట్‌ని సరికొత్త స్థాయికి తీసుకెళ్తాయని ఆ సంస్థ తెలిపింది. క్యు-జెల్ లగ్జరీ 8-అంగుళాల మందంతో లభిస్తుందని.. 7 ఏళ్ల వారంటీ ఇస్తున్నట్లు పేర్కొంది. వీటి ధరల శ్రేణీ రూ.24,938 నుంచి రూ.47,752గా ప్రకటించింది.



రూ.50 కోట్లతో 'హెల్త్ ఆన్ అజ్' విస్తరణ

- ఇంటి వద్దకే 24 గంటలూ నర్సింగ్ సేవలు
- త్వరలో విశాఖ, విజయవాడలోనూ కేంద్రాలు

ప్రజాశక్తి - హైదరాబాద్

HEALTH ON US

అత్యుత్తమ నర్సింగ్ ఫిజియో థెరపీ సేవలను, రీజనబుల్ ధరల్లో ఇంటి దగ్గర అందు కోవచ్చని హెల్త్ ఆన్ అజ్ ఛైర్మన్ లింగమనేని రమేష్ తెలిపారు. ఇందుకోసం తమ మొబైల్ యాప్ ను ఉపయోగించు కోవాలన్నారు. శస్త్ర చికిత్సానంతరం కోలుకుంటున్న వారు తమకు అవసరమైన వైద్య, ఫిజియోథెరపీ సేవల కోసం తమ యాప్‌లో 24 గంటలూ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. 'నగరాల్లో శాటిలైట్ (స్పోక్స్) కేంద్రాలను నెలకొల్పాం. మొబైల్‌లో బుక్ చేయగానే, సాధ్యమైనంత త్వరగా ఇంటికి వెళ్లి, నర్సింగ్ సేవలందించేందుకు సుశిక్షతులైన నర్సింగ్, ఫిజియోథెరపీ, ఫార్మసీ డెలివరీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. నిపుణులైన 300కు పైగా మాకు సిబ్బంది ఉన్నారు." అని రమేష్ తెలిపారు. 'మాదాపూర్‌లో 28 పడకలు, ఫిజియోథెరపీ స్టూడియో, ఔషధ సర్జికల్ పరికరాల స్టోర్‌తో కూడిన సమగ్ర కేంద్రాన్ని సిద్ధం చేశాం. విశాఖపట్నంలో 20 పడకలతో ఏర్పాటు చేస్తున్నాం. ఇది మరో మూడు నెలల్లో అందుబాటులోకి రానుంది. వచ్చే 6 నెలల్లో రెండో దశ విస్తరణ చేపడతాం. మరో 2-3 కేంద్రాలు నెలకొల్పుతాం. అప్పటికి మా సిబ్బంది సంఖ్య రెట్టింపవుతుంది. విజయవాడ, తిరుపతిలలో ఒక్కో కేంద్రం, బెంగళూరులో మరో కేంద్రాన్ని ప్రారంభించాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే రూ.50 కోట్లు పెట్టుబడి చేశాం. రాబోయే మూడేళ్లలో విస్తరణ పథకాలకు మరో రూ.150-175 కోట్ల వ్యయం చేసే యోచనలో ఉన్నాము. ఇప్పటివరకు ప్రమోటర్లే పెట్టుబడి పెట్టారు. భవిష్యత్తులో ప్రయివేటు వెంచర్, ఈక్విటీ క్యాపిటలిస్టుల నుంచి నిధులు సమీకరిస్తాం'. అని మేనేజింగ్ డైరెక్టర్ భరత్ రెడ్డి తెలిపారు.

సంపాదకీయం

డిజిటల్ అభ్యసన

'అక్షరంబు తల్లి యఖిలవిద్యల కెన్న/ నక్షరంబు లోక రక్షకంబు/ అక్షరంబు లేని యబలున కెందును/ భిక్ష పుట్టబోదు పృథ్వీలోన' అని ఒక చాటువు. జీవన వికాసానికి, పరిపూర్ణతకు అక్షరం ఓ గీటురాయి. అక్షరాస్యత మానవ ప్రగతికి దిక్సూచి. 'మనిషి జీవించడానికి ఆహారం ఎంత అవసరమో...మానవ ప్రగతికి చదువు కూడా అంతే అవసరం' అని యునెస్కో నిర్వచించింది. ఏ దేశమైనా, రాష్ట్రమైనా ప్రగతిపథంలో ఉందంటే అక్కడి అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన అంశాలలో ప్రధానమైనది అక్షరాస్యత. ఏ దేశాభివృద్ధి అయినా ఆ దేశ ప్రజల అక్షరాస్యతపైనే ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడంతా టెక్నాలజీ కాలం. మొత్తం ప్రపంచమే డిజిటల్ మయంగా మారింది. రోజువారీ జీవితంలో డిజిటల్ అక్షరాస్యత అనివార్యమవడంతో డిజిటల్ లెర్నింగ్‌నకూ ప్రాధాన్యత పెరిగింది. విజ్ఞానం, నైపుణ్యాలను పెంచుకునే క్రమంలో డిజిటల్ లెర్నింగ్ విప్లవాత్మక మార్పులకు తెరతీసింది. సాంకేతికత, ఇంటర్నెట్ పెరుగుదలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య మరింత ఇంటరాక్టివ్‌గా, ఆకర్షణీయంగా మారింది. డిజిటల్ లెర్నింగ్... సాంప్రదాయ విద్య రూపురేఖలను మార్చింది.

డిజిటల్ లెర్నింగ్ అనేది గొడుగు లాంటిది. ఆన్‌లైన్‌లో మనం నేర్చుకోవాలనుకున్న ప్రతిదానిలోనూ డిజిటల్ టెక్నాలజీ పాత్ర తప్పక ఉంటుంది. ఉదాహరణకు విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు, ఆన్‌లైన్ క్లాసులను వీడియో ద్వారా వీక్షించడం... ఉపాధ్యాయులు డిజిటల్ టూల్స్ (స్మార్ట్ బోర్డ్స్, టాబ్లెట్స్) ఆధారంగా బోధించడం వంటివి డిజిటల్ లెర్నింగ్ కిందకే వస్తాయి. టీచర్స్ కూడా ఆన్‌లైన్ వేదికగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు. ఆయా బోధనాంశాల్లో, పద్ధతుల్లో మరింత మెరుగుదలకు, ఆయా రంగాల్లో జరుగుతున్న మార్పులు, కొత్త పరిశోధనలు, ఆవిష్కరణలు, పరిణామాలు తెలుసుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుంది. 'శాస్త్రం నీ అస్త్రం/ మౌనం శ్మశానం/ అదికాదు జ్ఞానం/ పరీక్షించు సహేతుకంగా' అంటారు మహాకవి శ్రీశ్రీ. చదువుకోవాలనే ఆలోచన వుండాలేగాని ఆన్‌లైన్ విద్య వైపు విద్యార్థులనైనా, పెద్దలనైనా ప్రోత్సహించడానికి డిజిటల్ లెర్నింగ్ దోహదపడుతుంది. దీన్ని ప్రోత్సహించే లక్ష్యంతోనే 'డిజిటల్ లెర్నింగ్ దినోత్సవం' ప్రతియేడాది ఫిబ్రవరి చివరి గురువారం జరుపుకుంటారు. 'టెక్నాలజీ కేవలం ఒక సాధనం. పిల్లలతో కలిసి పనిచేయడం, వారిని ప్రేరేపించడంలో ఉపాధ్యాయుడు అత్యంత కీలకం' అంటాడు బిల్‌గేట్స్. నైపుణ్యం కలిగిన టీచర్... విద్యార్థులను ప్రభావంతంగా ప్రోత్సహించడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. ముఖ్యంగా రాబోయే దశాబ్దాల్లో 90శాతం ఉద్యోగాలకు డిజిటల్ నైపుణ్యం అవసరమని భావిస్తున్నారు.

డిజిటల్ అభ్యాసం విద్యారంగాన్ని విప్లవాత్మకంగా మార్చగల శక్తివంతమైన సాధనం. ఓపెన్‌సోర్స్ సాంకేతికత, ఏఐ సాంకేతికత... డిజిటల్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాయి. డిజిటల్ లెర్నింగ్ విద్యకు సమాన అవకాశాలను అందిస్తున్నప్పటికీ, ప్రతి ఒక్కరికీ సాంకేతికత, అందరికీ ఇంటర్నెట్ అందడం లేదు. టెక్ ఫెయిర్‌లు, డిజిటల్ అక్షరాస్యత వర్క్‌షాప్‌లు నిర్వహించడం, విద్యార్థులందరికీ డిజిటల్ లెర్నింగ్ కోసం అవసరమైన సాంకేతికత, వనరులు అందుబాటులో ఉండేలా చూడడం ప్రభుత్వాల బాధ్యత. దాదాపు 140 కోట్ల మంది జనాభా వున్న భారత్‌లో ప్రస్తుతం 64.6 కోట్ల మంది మాత్రమే ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. అక్షరాస్యత పరంగానే కాకుండా సాంకేతికతను ఉపయోగించడంలోను, డిజిటల్ లెర్నింగ్‌లోనూ కేరళ ప్రథమ స్థానంలో వుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఓపెన్‌సోర్స్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా డిజిటల్ లెర్నింగ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. దేశంలోనే ఇదొక విశేష విద్యావిధానం. ప్రతి ప్రభుత్వ పాఠశాల, కాలేజీల్లో తక్కువ ఖర్చుతో కంప్యూటర్ విద్యను అందించే అవకాశం వుంది. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలి. 'డిజిటల్ లెర్నింగ్ డే' దానికి నాంది కావాలి. 'జీవితాశలే/ భావి జాడలోయ్' అంటారు శ్రీశ్రీ. విద్యార్థులకు సమర్థవంతమైన అభ్యాస అనుభావాన్ని అందించడచానికి సాంప్రదాయ విద్య, డిజిటల్ అభ్యాసం మధ్య సమతుల్యతను సాధించడం కీలకం.

మహనీయుల మాట



ఈ దేశం, సమాజం మగవాళ్ల గుత్త సొత్తుగా భావిస్తున్నారు. అది తప్పు. మగవాళ్లు ఇప్పటి దాకా స్త్రీలకు చెందాల్సినదంతా హరించి వేస్తూనే వచ్చారు.

- ముజఫర్ అహ్మద్,
తొలి తరం కమ్యూనిస్టు

ఇటు లౌకిక వేదికలు... అటు బిజెపి పాచికలు

వ్యాఖ్యానం











తెలకపల్లి రవి

దేశ వ్యాపితంగా ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ ప్రభావం పెరగడం కనిపిస్తున్నది. ఆ యా పాలక వర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా మీడియా కావాలని ఇచ్చిన కథనాలు, హైప్‌లు వెనక్కుపోయి వాస్తవాలు, వారి వారి నిజరూపాలు వెల్లడవుతున్న దశ. 'ఇండియా' వేదిక చెల్లాచెదురైపోతుంటే మోడీ 400 స్థానాల వైపు దూసుకుపోతున్నట్టు ఏకపక్షంగా ప్రచారంలో పెట్టిన దృశ్యం ఇప్పుడిప్పుడే చెదిరిపోయి భిన్న శక్తుల సమీకరణాలు, సమిష్టి ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నాయి. ఎ.పి లో సిద్ధం అంటున్న వైసిపి సభల ఆర్భాటం, బిజెపి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పరువు తగ్గించుకున్న టిడిపి, జనసేన ఒక జాబితా ప్రకటించినప్పటికీ ఈ అయోమయం మాత్రం మరింత పెరుగుతున్నదేగానీ తగ్గడం లేదని తేలిపోయింది. ఈ అవకాశవాద విన్యాసాలు, పదవీ కాంక్షల పల్టీలు, మేకపోతు గాంభీర్యాలు, గోడ దూకుళ్లు, రంగు మార్పిళ్ల మధ్య ప్రజల ప్రయోజనాలు, ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణ ఎలాగన్నదే ఎప్పుడూ కీలక ప్రశ్న. ఆ దిశలో లభిస్తున్న పరిణామాలు, సమాచారాలు ఎలా వున్నాయన్నది ఒకసారి తేరిపార చూడవలసి వుంటుంది.

ఎ.పి లో చర్చలు, దేశంలోనూ మార్పులు

ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆహ్వానంపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు విడివిడిగా సమావేశమై సమిష్టిగానూ చర్చించి కలసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. అదే విధంగా ఎన్నికలలోనూ బిజెపికీ దాని అనుకూల పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని ప్రాథమికంగా అంగీకరించాయి. త్వరలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఎ.పి కి వస్తుండటం ఈ క్రమంలో భాగమే. షర్మిల కాంగ్రెస్ ప్రవేశం నాటి నుంచి కేవలం అన్నాచెల్లెళ్ల తగాదాగా చూపించడమే టిడిపి అనుకూల మీడియాలో ప్రధానంగా జరిగింది. మరోవైపున వైసిపి అనుకూల మీడియా కూడా ఆమెను చంద్రబాబు పథకం మేరకు పని చేసే నేతగానే చిత్రించింది. అయితే కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె టిడిపితో కలసి వెళ్లడం కుదిరే పని కాదని అందరికీ తెలుసు. జాతీయ స్థాయిలో 'ఇండియా' వేదికలో పాలుపంచుకుంటూ బిజెపిపై పోరాటంలో ముఖ్య పాత్ర వహించవలసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆ పని చేయడం సాధ్యం కాదనీ తెలుసు. నాటకీయమైన సంచలనాల కోసం మొదట్లో మీడియా అలాంటి అంశాలపై కేంద్రీకరించినా నెల గడిచే సరికి కాంగ్రెస్ నేతలు వామపక్షాలతో కలసి మతతత్వ నిరంకుశ రాజకీయాలపై పోరాటంలో కలసి వచ్చారు. 20వ తేదీన విజయవాడలో జరిగిన సదస్సులో మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పాల్గొనడం, ఆ తర్వాత కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపి భవిష్యత్ ప్రణాళిక పంచుకోవడం సంభవించింది. ఈ విధంగా ఎ.పి లో రాజకీయ వాతావరణం ఏర్పడుతోంది. ఇదే సమయంలో దేశవ్యాపితంగానూ 'ఇండియా' భాగస్వాముల సీట్ల సర్దుబాట్లు ఒక కొలిక్కి వస్తుండడం గమనించదగ్గది. కావాలని 'ఇండియా' వేదిక పాత్రను తక్కువ చేసేందుకు చాలా ప్రయత్నాలే జరిగాయి. బీహార్‌లో అవకాశవాద యూ టర్న్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'ఇండియా' నుంచి వైదొలగడం పెద్ద పరిణామంగా ప్రచారమైంది. అదే సమయంలో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను ఇ.డి అరెస్టు చేసి సంక్షోభం సృష్టించింది. ఆ ప్రభుత్వం కూలిపోతుందని బీహార్‌లోనూ ఎన్‌డిఎ పెరిగిపోతుందని అంచనా వేశారు. అయితే జరిగింది వేరు. బీహార్‌లో నితీశ్ ఒంటరిపాటై బిజెపి చక్రబంధంలో చిక్కుకుపోగా ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ నిలదొక్కుకున్నారు. 'ఇండియా' వేదిక బలంగా కొనసాగింది. ఇక జార్ఖండ్‌లో కొత్త ముఖ్యమంత్రి బలనిరూపణ చేసుకున్నారు. ఇవి బిజెపి ఆశించిన దానికి భిన్నం. బీహార్ పరిణామాల తర్వాత 'ఇండియా'కు ఊపు తగ్గిపోతుందనుకున్నారు. 'ఇండియా టుడే'లో రాజ్‌దీప్ సర్దేశాయ్, ఎన్‌డిటివిలో రాహుల్ కునాల్ వంటివారు అదే చిత్రణ ఇచ్చారు. కానీ ఆప్, కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ వంటివి వాస్తవాలు గ్రహించి సర్దుబాటు దిశలో అడుగులు వేశాయి. ఇప్పుడు చూస్తే ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలలోనూ ఆప్ 4, కాంగ్రెస్ 3 పోటీ చేయాలని అవగాహనకు వచ్చారు. ఆప్ బలం పెంచుకున్న గుజరాత్‌లోనూ ఇరు పార్టీలు కలసి వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాయి. ఇక యు.పి లో ఎస్.పి, కాంగ్రెస్‌ల మధ్య చెడిపోయినట్టేనని ఊదరగొట్టిన కథనాలు వెనక్కు పోయి 17 స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయిస్తూ అవగాహన కుదిరింది. రాహుల్ గాంధీ న్యాయ యాత్రకు కూడా అఖిలేశ్ యాదవ్ హాజరైనారు. అదే సమయంలో మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్, ఎస్.పి కి ఒక సీటు కేటాయిస్తున్నది. ఇది మొన్నటి అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితికి పూర్తిభిన్నం. కాగా పోగా బెంగాల్‌లో మాత్రం మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌తోనూ కాంగ్రెస్‌కు అవగాహన పెరిగిందని చెబుతున్నా మళ్లీ తామే మొత్తం 42 పోటీ చేస్తామని వారి నాయకుడు వివేక్ డేబ్రియన్ చెబుతున్నారు. సిపిఎం వరకూ తృణమూల్‌తో పొత్తు వద్దని పోరాటమే జరగాలని చెబుతున్నందున ఈ ప్రభావం పెద్ద లెక్కలోది కాదు. మరో పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర లోనూ ఎన్ని చీలికలు తెచ్చినా 'ఇండియా' పార్టీలు సర్దుబాటు దిశలోనే వున్నాయి. హర్యానా, గోవాల లోనూ సర్దుబాట్లు జరగొచ్చు.

ఎదురు దెబ్బలతో కక్ష సాధింపు

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్టకు తోడు తానే పెద్ద బీసీనంటూ బీసీ వాదం తీసుకొచ్చారు. అంతకుముందు కాలంలో 'మండల్ వర్సెస్ కమండల్' అని బిజెపిని అపహాస్యం చేసేవారు. ఈ సారి అలా జరగకుండా తనే మండల్, కమండల్ కూడా తీసుకునేందుకు ప్రయత్నించింది. మార్కెట్ శక్తులను సంతోష పెట్టడం, ముస్లింలకు కూడా వేరే ప్రత్యామ్నాయం లేదన్న వాతావరణం కల్పించి తిప్పుకోవడం సంఘ పరివార్ ఎజెండాలో పెట్టుకుంది. అయితే వరుసగా జరిగిన పరిణామాలు ఆ ప్రయత్నాలను వమ్ము చేశాయి. పైగా ఎన్నికల బాండ్లను సుప్రీం కోర్టు కొట్టివేయడం నైతికంగా దెబ్బతీసింది. బరితెగించి ఆ తీర్పుకు బిజెపి వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా ఎవరూ ఆమోదించకపోవడంతో వెనక్కు తగ్గింది. పులి మీద పుట్రలా చండీగఢ్‌లో మేయర్ ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇవన్నీ భరించలేని మోడీ కృష్ణుడికి కుచేలుడు అటుకులు ఇచ్చినా లంచం అంటారని చమత్కార వికారం చేశారు. దృష్టి మళ్లించడం కోసం కాంగ్రెస్ ఖాతాలు స్తంభింపచేయడం, ఏకపక్షంగా ఆదాయ పన్ను కింద రూ.67 కోట్లు విత్ డ్రా చేయడం అన్నీ కక్ష సాధింపులే. కానీ ఈ సమయంలోనే రైతాంగ ఆందోళనపై కాల్పులలో ఒకరు మరణించడం విమర్శలకు దారితీసింది. రాహుల్ గాంధీకి సంబంధించి ఏదో ఒక విషయాన్ని మీడియా పెద్దది చేసి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తుంటే స్వయంగా మోడీనే వాటిని అందిపుచ్చుకుంటున్నారు. అయోధ్య మందిరం దగ్గర ఐశ్వర్యా రాయ్, అమితాబ్ బచన్ వంటి పెద్దవారికి తప్ప పేదలకు ప్రాధాన్యత లేదని రాహుల్ అంటే దాన్ని మహిళల కోణంలోకి మళ్లించారు. కర్ణాటకలో ఆలయాలపై పన్ను వేశారనీ మరో దుమారం లేవదీశారు. కేరళ ప్రభుత్వంపైనా అనేక విధాలైన కథలు ప్రచారంలో పెట్టారు. ఈ ప్రచారాలకు తోడు ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి సివిల్ కోడ్, అసోంలో ముస్లిం వ్యతిరేక శాసనాలు మత వివాదాలను పెంచే ప్రయత్నాలుగా మొదలైనవే. రాబోయే రోజులలో ఈ పోకడలు పెరిగేవే.

ఎ.పి, తెలంగాణల్లో జరగాల్సింది...

ఇన్ని విధాలుగా రాజ్యాంగ వ్యతిరేక, అప్రజాస్వామిక, మతతత్వ చర్యలకు పాల్పడుతున్న బిజెపికి, దానికి మద్దతిచ్చే పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని వామపక్షాలు చర్యలు ప్రారంభించాయి. తెలంగాణలోనూ ఒక లోక్‌సభ సీటులో పోటీ చేయాలనీ, మిగిలిన చోట్ల 'ఇండియా' వేదిక భాగస్వాములకు మద్దతివ్వాలని సిపిఎం రాష్ట్ర ప్లీనం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై పోరాడాలని బి.వి.రాఘవులు సూచించారు. తమకు ఒక స్థానం కేటాయించాలని సిపిఐ నేత నారాయణ కోరారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో బిజెపిని ఓడించే పోరాటం తీవ్రం చేయాలని ప్రయత్నాలు జరుగుతుంటే మరోవైపున మోడీ పాలనపై పోరాడవలసింది పోయి బిజెపికి వంత పాడటానికే సిద్ధమయ్యాయి ఎ.పిలో మూడు ప్రాంతీయ పార్టీలు. ముఖ్యమంత్రి జగన్, పార్లమెంటులో వారి సభ్యులు ఎప్పుడూ బిజెపికే మద్దతునిస్తూ వచ్చారు. తెలుగుదేశం కూడా ఇందుకు భిన్నం కాదు. ఈసారి ఎన్నికలలో జగన్‌ను ఓడించేందుకోసం బిజెపితో కలసి పోటీ చేయాలని టిడిపి, జనసేన నిర్ణయానికి వచ్చాయి. జనసేన ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా వుంది కూడా. టిడిపి అధినేత చంద్రబాబు అమిత్‌షాతో చర్చలు జరిపి వచ్చారనీ, తమ మధ్య పొత్తు వుంటుందని ఈ పార్టీ నాయకులు చెబుతూ వచ్చారు. ఎ.పి కి సంబంధించినంత వరకూ ప్రత్యేక హోదా, అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు వంటి అనేక విషయాల్లో మోడీ సర్కారు అన్యాయం చేయడం వారికి సమస్యగా కనిపించదు. అయితే ఈ విషయంలో బిజెపి మాత్రం రకరకాలుగా మాట్లాడుతూ రాజకీయ చెలగాటమాడుతున్నది. తామెంత పాకులాడినా బిజెపి నుంచి స్పందన లేకపోవడంతో ఈ రోజు జనసేన, టిడిపి ప్రధాన ఎన్నికల జాబితా ప్రకటించాయి. 24 సీట్లలో జనసేన పోటీ అంటూ అయిదు సీట్లు ప్రకటించగా టిడిపి 94 స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది. అయితే బిజెపితో ఏదో చెలిమి కుదిరిపోయిందనే కథనాలపై ఉభయులూ ఇరురకాలుగా మాట్లాడటం విశేషం. బిజెపి పెద్దల ఆశీస్సులతో తాము అవగాహనకు వచ్చామని పవన్ అంటే, బిజెపి పొత్తుకు వస్తే కొన్ని సీట్లు కేటాయిస్తామని చంద్రబాబు అన్నారు. ఉభయులూ కేంద్రం గురించి పల్లెత్తు మాటనకుండా జగన్ సర్కారు తప్పిదాలపైనే ధ్వజమెత్తారు. తమను ఇంత నిర్లక్ష్యం చేసిన బిజెపితో పొత్తు గురించి ఈ నేతలు ఎలా మాట్లాడుతున్నారో అర్థం కాదు. ఈ రోజు కూడా బిజెపి నేతలు పురంధేశ్వరి, జీవీఎల్ నరసింహారావులు పొత్తుల విషయమై తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర, దేశ ఎన్నికల చరిత్రలో పొత్తుల పేరిట ఇంత దయనీయ పరిస్థితిని ఏ పార్టీ ఎదుర్కొని వుండదేమో గానీ టిడిపి జనసేన కోరి కోరి బిజెపి చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. మొత్తంపైన మూడు ప్రాంతీయ పార్టీలూ మోడీ భజన చేస్తున్న సమయంలో ఎ.పి ప్రజలు వారికి గుణపాఠం నేర్పవలసిన అవసరమేర్పడింది. తెలంగాణలోనూ బిఆర్ఎస్ బిజెపికి అనుకూలమనే ప్రచారం తిరస్కరణకు దారితీసింది. మరి ఈ సమయంలోనైనా వారు మత రాజకీయాలకు వ్యతిరేకంగా కచ్చితంగా ముందుకు రావడం లేదు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు తమ మధ్య తగాదాలలో మునిగి తేలుతూ బిజెపిపై పోరాటం, ఆవశ్యకతను విస్మరిస్తున్నాయి. దాన్ని అవకాశంగా తీసుకుని బిజెపి ఎంఎల్‌సి కవితకు సిబిఐ నోటీసులు పంపడం, కాంగ్రెస్ నేతలపై దాడులు వంటివి చేయిస్తున్నది. విభజన సమస్యల పరిష్కారం చేయకుండా తగాదాలు పెంచుతున్నది. దేశ వ్యాపితంగా లౌకిక పార్టీలు 'ఇండియా' వేదికపై కలసి నిలుస్తున్న తీరు తెలుగు రాష్ట్రాలలోనూ శక్తివంతంగా అమలు చేయవలసి వుంది. తాజా పరిణామాలు ఆ విధమైన ఆశాభావం కలిగిస్తున్నాయి. హెచ్చరికా చేస్తున్నాయి.

ఇన్ని విధాలుగా రాజ్యాంగ వ్యతిరేక, అప్రజాస్వామిక, మతతత్వ చర్యలకు పాల్పడుతున్న బిజెపికి, దానికి మద్దతిచ్చే పార్టీలకూ వ్యతిరేకంగా పోరాడాలని వామపక్షాలు చర్యలు ప్రారంభించాయి. తెలంగాణలోనూ ఒక లోక్‌సభ సీటులో పోటీ చేయాలనీ, మిగిలిన చోట్ల 'ఇండియా' వేదిక భాగస్వాములకు మద్దతివ్వాలని సిపిఎం రాష్ట్ర ప్లీనం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై పోరాడాలని బి.వి.రాఘవులు సూచించారు. తమకు ఒక స్థానం కేటాయించాలని సిపిఐ నేత నారాయణ కోరారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో బిజెపిని ఓడించే పోరాటం తీవ్రం చేయాలని ప్రయత్నాలు జరుగుతుంటే మరోవైపున మోడీ పాలనపై పోరాడవలసింది పోయి బిజెపికి వంత పాడటానికే సిద్ధమయ్యాయి ఎ.పిలో మూడు ప్రాంతీయ పార్టీలు. ముఖ్యమంత్రి జగన్, పార్లమెంటులో వారి సభ్యులు ఎప్పుడూ బిజెపికే మద్దతునిస్తూ వచ్చారు. తెలుగుదేశం కూడా ఇందుకు భిన్నం కాదు.

'కంటైనర్ టెర్మినల్' మూసివేతకు అదానీ కుతంత్రాలు

విశ్లేషణ

గోగుల శ్రీనివాసులు

అదానీ కంపెనీ నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ మూసివేతకు ప్రయత్నిస్తోంది. తన కంపెనీ నేతృత్వంలోని ఇతర పోర్టులను బలోపేతం చేసుకునేందుకు ఈ పోర్టును బలిచేస్తున్నది. గత సంవత్సర కాలంగా అదానీ పోర్టు యాజమాన్యం తమ ప్రయోజనాల కోసం ఒక ప్రణాళిక ప్రకారం తమిళనాడులోని తమ స్వంత పోర్టులకు కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలను తరలిస్తున్నది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నది. సుమారుగా 10 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోతారు. పరోక్షంగా వేలాదిమంది జీవన భృతి దెబ్బ తింటుంది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండదండలు పుష్కలంగా ఉన్న అదానీ యాజమాన్యం 2020వ సంవత్సరంలో 'నవయుగ విశ్వేశ్వరరావు' కంపెనీ నుంచి కృష్ణపట్నం పోర్టును హస్తగతం చేసుకున్నప్పటి నుండే టెర్మినల్ విషయంలో ద్వంద్వనీతిని అవలంభిస్తోంది. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే కె.పి.సి.యల్ కంపెనీకి 2004 సెప్టెంబర్ 17న ప్రభుత్వం ఇచ్చిన రాయితీ అగ్రిమెంట్ ప్రకారం యాజమాన్యం సంరక్షకుడి పాత్రను మాత్రమే పోషించాలి. కానీ ఎక్కడా ఈ నిబంధన అమలైన పరిస్థితి లేదు. ప్రభుత్వ ఒప్పందాన్ని గత, ప్రస్తుత యాజమాన్యాలు నిర్వీర్యం చేశాయి. నిర్మించు, నిర్వహించు, వాటా మరియు బదిలీ (బి.ఒ.ఎస్.టి-బోస్ట్) ప్రాతిపదికన పోర్టు వ్యవహారాలను నిర్వహించాలి. 30 ఏళ్ళ అగ్రిమెంట్ ప్రకారం మొదటి 30 సంవత్సరాలలో ఓడరేవు స్థూల ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వానికి 2.6 శాతం చెల్లించాలి. 30వ సంవత్సరం నుండి ఆ వాటా 5.4 శాతం, 40వ సంవత్సరం నుండి ఆ వాటా 10.8 శాతం చెల్లించాలి. ఈ ఒప్పందం ప్రకారం 2020-2021 ఆర్థిక సంవత్సరం నుండి 2023-2024 ఆర్థిక సంవత్సరం వరకు వరుసగా రూ.46 కోట్లు, రూ.54 కోట్లు, రూ.72 కోట్లు, 89 కోట్లు చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించారు. ఇవి కాకుండా జి.యస్.టి, ఇతర పన్నులు, రైల్వే ఆదాయం అదనంగా ప్రభుత్వానికి వస్తుంది.

'బోస్ట్' అగ్రిమెంట్ ప్రకారం నవయుగ కంపెనీ పోర్టును 2017 నాటికి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసింది. పోర్టు సామర్థ్యం 200 మిలియన్ టన్నుల రవాణా నిర్వహించగల స్థాయికి చేరింది. కానీ 2020లో పోర్టును తన చేతుల్లోకి తీసుకున్న అదానీ సంస్థ వ్యవహారం చూస్తే వారి సొంత పోర్టులను అభివృద్ధి చేసుకునేందుకు ఈ పోర్టును పావుగా వాడుకుంటున్నట్లుగా అనిపిస్తున్నది. 'బోస్ట్' అగ్రిమెంట్ కాలపరిమితి పూర్తయ్యే నాటికి కృష్ణపట్నం పోర్టును నిర్వీర్యం చేసేలా ఈ సంస్థ వ్యవహరిస్తున్నది.

ఇష్టారాజ్యంగా కార్మికుల బదిలీలు

తన కంపెనీలో విధులు నిర్వర్తిస్తున్న ప్రత్యక్ష ఉద్యోగులను కట్టుపల్లి, గంగవరం, ఎన్నూరు పోర్టులకు యాజమాన్యం బదిలీలు చేసింది. కొంత మందితో బలవంతంగా రాజీనామాలు చేయించింది. మరికొంత మందిని పోర్టులో వివిధ విభాగాలకు బదిలీ చేసి తాత్కాలికంగా సర్దుబాటు చేసింది.

పోర్టు హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని పరిశీలిస్తే..

2020-2021 ఆర్థిక సంత్సరంలో 38 మిలియన్ టన్నులు, 2021-2022లో 40 మిలియన్ టన్నులు, 2022-2023లో 48 మిలియన్ టన్నులు ఎగుమతులు, దిగుమతులు అయ్యాయి. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 58 మిలియన్ టన్నులు లక్ష్యంగా పెట్టుకుంది. 2021 నుండి 2024 వరకు జరిగిన లావాదేవీలను పరిశీలిస్తే కంటైనర్ సరుకుల (కార్గో) షేర్ నామమాత్రంగా ఉంది.

కంటైనర్ టెర్మినల్ విశిష్టత

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక నుండి ఎగుమతులు, దిగుమతులు చేసుకునే వారికి అనుకూలమైన టెర్మినల్ ఇది. గతంలో ముంబైలోని జవహర్‌లాల్ పోర్ట్ ట్రస్ట్ మీద ఆధారపడి లావాదేవీలు నిర్వహించేవారు. పై ప్రాంతాల వారికి ఈ పోర్టు సౌకర్యంగా ఉండడంతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతున్నది. దీంతో వినియోగదారులు ఈ పోర్టు గుండా లావాదేవీలు జరిపేందుకు ఆసక్తి కనపరచేవారు. యాజమాన్యం అనుసరిస్తున్న విధానంతో వారు తీవ్ర నిరాశకు గురై ఇతర ప్రాంతాలకు తరలిపోయారు.

మూతపడుతున్న కంపెనీలు.. వీధిన పడుతున్న కార్మికులు

టెర్మినల్ ఆధారిత కంపెనీలు ఇప్పటికే ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. జిల్లాలో ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఏర్పాటైన 'సీమెన్స్ గమేషా' కంపెనీ ఒక యూనిట్‌ను మూసివేసింది. 600 మంది కార్మికులు వీధినపడ్డారు. జి.ఆర్.ఐ టవర్స్ మూసివేత దిశగా పయనిస్తోంది. ఇది మూతపడితే 300 మంది కార్మికులు రోడ్డున పడతారు. న్యూస్ ప్రింట్, ఫుడ్ ఐటమ్స్, 150కి పైగా కస్టమ్స్ ఏజెంట్ కంపెనీలు, 20కి పైగా ఫునిమేషన్ సర్వీసెస్ కార్యాలయాలు, 2 కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, వారి మీద ఆధారపడిన హమాలీలు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్టర్లు, హౌస్ కీపింగ్, రోజువారీ కూలీలు కూడా రోడ్డున పడతారు.

బోసిపోతున్న గోదాములు

జిల్లాలో పదికి పైగా గోదాములు సరుకుల లావాదేవీలు లేక బోసిపోతున్నాయి. వీటిని నమ్ముకుని జీవిస్తున్న సుమారు 3000 మంది హమాలీ కార్మికులు జీవనభృతి కోల్పోయారు. రైల్వే వ్యాగన్ లోడింగ్-అన్‌లోడింగ్, రైల్వే వ్యాగన్ లోడింగ్- అన్‌లోడింగ్ కార్మికులు 2000 మంది కంటైనర్ టెర్మినల్ మూసివేతతో పనులు కోల్పోయారు.

రాష్ట్రంపై ప్రభావం


రాయలసీమ జిల్లాల్లోని సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు సౌర పలకల (సోలార్ ప్యానెళ్లు) దిగుమతి ఈ టెర్మినల్ ద్వారా జరిగేది. వాటి రవాణాకు రైలు, రోడ్డు మార్గాన తీసుకు వెళ్లేందుకు రైళ్లు, ట్రాలీలు అవసరం అయ్యేవి. వందలాది మంది డ్రైవర్లు, కార్మికులు ఉపాధి పొందేవారు. శ్రీ సిటీ లోని పరిశ్రమలకు విడిభాగాలు, బెంగళూరులోని బి.యం.డబ్ల్యు, ఇసుజు కార్ల కంపెనీలకు విడిభాగాలు, గుంటూరులోని సిమెంట్ పరిశ్రమకు తెల్ల సిమెంట్ దిగుమతులు, సిమెంట్ ఎగుమతి, పేపర్ రోల్స్, టైల్స్ దిగుమతులకు, చీమకుర్తి గ్రానైట్ ఎగుమతి, గుంటూరు మిర్చి, పత్తి, కోస్తా ప్రాంతంలోని బియ్యం, వందలాది రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా రొయ్యల ఎగుమతులకు ఈ టెర్మినల్ అనుకూలంగా ఉండేది. కానీ కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ మూసివేత కారణంగా ఇవన్నీ తమిళనాడుకు తరలిపోయాయి. దీని ప్రభావం ఎప్పుడూ రద్దీగా ఉండే తమిళనాడు పోర్టులపై పడింది. దీంతో ఎగుమతులు, దిగుమతులకు రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి మన రాష్ట్ర వ్యాపారులకు దాపురించింది.

పోరాడుతున్న కార్మిక సంఘాలు

ఈ పరిస్థితులను గమనించి పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను యథాతథంగా కొనసాగించాలని కార్మిక సంఘాలు ఇప్పటికే పోరాటం ప్రారంభించాయి. పోర్టు టెర్మినల్ తరలింపును నిరసిస్తూ 2024 ఫిబ్రవరి 19వ తేదీన కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ వద్ద మహా ధర్నాకు పిలుపునిచ్చాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పోర్టు యాజమాన్యం అనుసరిస్తున్న దివాళాకోరు విధానాన్ని అడ్డుకోవాలి. కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలు యథాప్రకారం కృష్ణపట్నం పోర్టులోనే నిర్వహించేలా చూడాలి. వ్యాపారులు, కార్మికులు, పోర్టు పరిసర ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు కాపాడాలి.

/ వ్యాసకర్త కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ కమిటీ కార్యదర్శి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సెల్ : 9493355318 /

టెర్మినల్ ఆధారిత కంపెనీలు ఇప్పటికే ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. జిల్లాలో ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఏర్పాటైన 'సీమెన్స్ గమేషా' కంపెనీ ఒక యూనిట్‌ను మూసివేసింది. 600 మంది కార్మికులు వీధినపడ్డారు. జి.ఆర్.ఐ టవర్స్ మూసివేత దిశగా పయనిస్తోంది. ఇది మూతపడితే 300 మంది కార్మికులు రోడ్డున పడతారు. న్యూస్ ప్రింట్, ఫుడ్ ఐటమ్స్, 150కి పైగా కస్టమ్స్ ఏజెంట్ కంపెనీలు, 20కి పైగా ఫునిమేషన్ సర్వీసెస్ కార్యాలయాలు, 2 కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, వారి మీద ఆధారపడిన హమాలీలు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్టర్లు, హౌస్ కీపింగ్, రోజువారీ కూలీలు కూడా రోడ్డున పడతారు.



అప్పు చేసి పప్పు కూడు!

ఎప్పుడో మా చిన్నపుడు విజయా వారి 'అప్పు చేసి పప్పు కూడు' అనే సినిమా వచ్చింది. అందులో సిఎస్ఆర్ అప్పులు ఎలా తేవాలి, ఎవడిని కాకా పట్టాలి అనే ఆలోచిస్తుంటాడు. ఇపుడు మన ముఖ్యమంత్రి గారి వ్యవహారం చూస్తుంటే ఆ సినిమా గుర్తొస్తుంది. ముఖ్యమంత్రిగారు ప్రమాణం చేసినప్పటి నుండి ఈ రోజువరకు అప్పులే అప్పులు. రాష్ట్ర ప్రజలకు ఒక్కొక్కరి నెత్తిన రూ.ఐదు లక్షల అప్పు వుంది. ప్రతి మంగళవారం ఆర్థికమంత్రి గారు అప్పు కోసం ఢిల్లీ వెళ్లాలి. ఉద్యోగస్తుల జీతాలు ఒకటో తారీకున ఎప్పుడూ పడలేదు. చివరికి వృద్ధుల పెన్షన్ కూడా అలస్యం అవుతుంది. మొన్న పల్నాడు జిల్లా కలెక్టరు కోటప్పకొండ తిరునాళ్ళకు జరిగే పారిశుధ్య ఏర్పాట్లకు 15 లక్షల ఖర్చు అవుతుందని, నిధులు లేక పంచాయితీలను, ఎంపీపీలను తలా ఇంత చందాలివ్వండని ఒక ప్రత్యేక ప్రొసీడింగ్స్ జారీచేశారు. ఇంతోటి భాగ్యానికే ప్రత్యేక విమానాలెందుకు? తింటానికి తిండిలేదు గాని మీసాలకు సంపంగి నూనె అంటే కచ్చితంగా ఇదే!! ఇట్లాంటి పరిస్థితుల్లో రాష్ట్రం ఉంటే, ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాల పేరుతో నెలకు సుమారు రెండు కోట్ల ఖర్చు అవసరమా! ఆ డబ్బును వృద్ధులకిచ్చే పెన్షన్‌లో కలిపితే, ఇపుడిచ్చే రూ.మూడు వేలకు బదులు రూ.ఐదు వేలు ఇవ్వవచ్చు కదా! మీ ఆడంబరాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియాగం చెయ్యవద్దు.

- నార్నె వెంకట సుబ్బయ్య

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

హక్కుల కోసం

మజ్దూర్ జోడో పాదయాత్ర

- పంజాబ్‌లో కదం తొక్కిన దళిత కూలీలు
- గ్రామగ్రామానికీ మార్చ్

ఛండీగఢ్ : పంజాబ్‌లోని రైతులు 'ఢిల్లీ చలో' మార్చ్‌లో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో భూమి లేని దళిత కూలీలు తమ హక్కుల కోసం కదం తొక్కారు. రాష్ట్రంలోని భూనిర్వాసిత కార్మికులు 'మజ్దూర్ పైడల్ జోడో యాత్ర' నిరసనను ప్రారంభించారు. డిమాండ్ల సాధనకు మద్దతు కూడగట్టడానికి కాలినడకన, సైకిళ్లతో ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్తూ మద్దతు కూడగట్టారు. మహిళలు, భూమిలేని రైతులు, రోజువారీ కూలీలు ఈ యాత్రకు నాయకత్వం వహిస్తున్నారు. వీరిలో ఎక్కువగా దళిత సమాజానికి చెందినవారు ఉన్నారు. భూమి యాజమాన్య హక్కులు, రుణమాఫీ, గౌరవప్రదమైన వేతనాలు, కుల ఆధారిత వివక్షను అంతం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెండు మజ్దూర్ యూనియన్, పంజాబ్, జమీన్ ప్రాప్తి సంఘర్ష్ కమిటీ మొదలైన సంఘాలు ఇందులో ఉన్నాయి. ఈ యాత్ర ప్రస్తుతం జలంధర్, హెూషియార్‌పూర్, మోగా వంటి జిల్లాల్లో కొనసాగుతున్నది. మరోవైపు మార్చి 11న రాష్ట్రవ్యాప్తంగా రైల్ రోకో' నిర్వహించనున్నట్టు కార్మిక సంఘాలు ప్రకటించాయి. పెండు మజ్దూర్ యూనియన్ ప్రెస్ సెక్రెటరీ కశ్మీర్ సింగ్ ఘుషోర్ మాట్లాడుతూ.. "భూనిర్వాసిత, దళిత కార్మికులు, ఇతర వెనుకబడిన వర్గాలు కాలినడకన లేదా సైకిల్‌పై నిరసనలో పాల్గొంటున్నారు. పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలపై తమ స్వరాన్ని లేవనెత్తుతున్నారు. వీటిని వరుసగా ప్రభుత్వాలు పరిష్కరించలేదు" అని అన్నారు.

సుమిత్‌కు వైల్డ్‌కార్డ్ ఎంట్రీ

దుబాయ్ ఛాంపియన్‌షిప్స్

దుబాయ్: భారత నంబర్‌వన్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్‌కు దుబాయ్ ఛాంపియన్‌షిప్‌లో వైల్డ్‌కార్డ్ ఎంట్రీ లభించింది. సోమవారం నుంచి జరగనున్న ఏటిపి-500 దుబాయ్ ఛాంపియన్‌షిప్‌లో సుమిత్ తొలి రౌండ్‌లో 49వ ర్యాంకర్ ఇటలీకి చెందిన లోరెంజో సొనేగోతో తలపడనున్నాడు. ఈ క్రమంలో సుమిత్ ప్రి క్వార్టర్స్‌లో టాప్‌సీడ్ మెద్వదేవ్‌తో తలపడాల్సి ఉంటుంది. 26ఏళ్ల సుమిత్ కెరీర్ బెస్ట్ 100వ ర్యాంక్‌లో నిలిచినా.. ప్రస్తుతం 101వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మెయిన్‌కు అర్హత సాధించిన సుమిత్.. తొలిరౌండ్‌లో 31వ సీడ్ కజకిస్తాన్‌కు చెందిన అలెగ్జాండర్ బుబ్లిక్‌ను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరిన సంగతి తెలిసిందే.

డబ్ల్యుపిఎల్ కెమెరామన్ కన్నుమూత

బెంగళూరు: భారత క్రికెట్‌లో విషాదం నెలకొంది. సీనియర్ స్పోర్ట్స్ కెమెరామన్ కమలనదిముథు తిరువల్లవున్ కన్నుమూశాడు. భారత క్రికెట్ అభిమానులకు సుపరిచితుడైన 57ఏళ్ల 'తిరు' మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)రెండో సీజన్ తొలి మ్యాచ్‌ను కవర్ చేశారు. శనివారం ఉదయం ప్రాణాలు విడిచినట్లు నిర్వాహకులు తెలిపారు. అతడి మరణవార్త తెలియగానే మాజీ క్రికెటర్లు, కామెంటేటర్లు దిగ్భ్రాంతికి లోనయ్యారు. హర్ష భోగ్లే మాట్లాడుతూ.. 'ఇదొక షాకింగ్ న్యూస్. ఎల్లప్పుడూ నవ్వుతూ కనిపించే తిరు గొప్ప కెమెరామెన్. భారత కెమెరామెన్‌లకు ఏమంత గుర్తింపు లేని సమయంలోనే అతడు సొంత ఖర్చుతో మిడ్‌వికెట్ కెమెరా కొన్నాడు. అతడిని మిస్ అవ్వడం ఎంతో బాధాకరం' అని అన్నాడు. శుక్రవారం బెంగళూరు వేదికగా జరిగిన ముంబయి ఇండియన్స్-ఢిల్లీ క్యాపిటల్స్ తొలి మ్యాచ్‌ను తిరు కవర్ చేశాడు.

కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమ్మక్క

- ముగిసిన మేడారం జాతర

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడారంలో జనం నుంచి వనదేవతలు వనంలోకి చేరారు. సారలమ్మ రాక తర్వాత మహాజాతర ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు సమ్మక్కను గద్దెపైకి తీసుకురాగా.. శుక్రవారం వన దేవతలకు మొక్కులు సమర్పించారు. శనివారం ఇద్దరు వన ప్రవేశం చేశారు. కన్నెపల్లికి సారలమ్మ, చిలకలగుట్టకు సమ్మక్క చేరుకోవడంతో జాతర ముగిసింది. జాతర నేపథ్యంలో.. దేశం నలుమూలల నుంచి వచ్చిన జనం మొక్కులు చెల్లించారు. శనివారం సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును గద్దెలపై నుంచి ఆదివాసీ పూజారులు వారి వారి ఆలయాలకు తీసుకెళ్లారు. సమ్మక్క ప్రతిరూపమైన



కుంకుమభరిణెతో సూర్యాస్తమయం తర్వాత రాత్రి 7.27 నిమిషాలకు వన ప్రవేశం చేయడంతో జాతర ముగిసింది.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.468 of 2018 in OA No.472 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur
Versus
M/s. Sai Sreeja Tobaccos & another

To
(CD-1) M/s. Sai Sreeja Tobaccos, rep by its Prop: **Sri G.V.Krishna Varma,** D.No.8-24-11, Near Padmaja Petrol Bunk, Mangalagiri Road, Guntur-522001
(CD-2) Sri G.V. Krishna Varma, S/o G.Murali Varma, D.No.8-24-11, Near Padmaja Petrol Bunk, Mangalagiri Road, Guntur - 522001.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/472/2017** an amount of **Rs.1,04,86,548/- (Rupees One Crore Four Lakhs Eighty Six Thousand Five Hundred Forty Eight Only)** along with pendentellite and future interest @13.70% p.a. with monthly rests w.e.f. 16/06/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 17/01/2024 at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal, on this day 13/12/2023
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.812 of 2018 in OA No.472 of 2016
Canara Bank, Madhunagar Branch, Vijayawada
Versus
M/s. Magnum Surgical Manufacturer Ltd. & others

To
(CDR1) M/s. Magnum Surgical Manufacturer Ltd., rep by its Proprietrix G.Geethanjali Chowdary, 4-48/1, 1st Floor, Pallavi Rice Mill Road, Enikepadu, Vijayawada.
(CDR2) Mrs. G. Geethanjali Chowdary, Flat No.402, Smitha Towers, 4th Block, Tikkle Road, Bandar Road, Vijayawada.
(CDR 3) M/s. K.K. Industrial Machines Pvt. Ltd., Krishna Kuar (Managing Director), No.79/13, Mogappair Road, Mannurpet Padi, Chennai-50.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/472/2016** an amount of **Rs.32,02,007/- (Rupees Thirty Two Lakhs Two Thousand Seven Only)** along with pendentellite and future interest @ 10.90% p.a. with monthly rests w.e.f. 06/05/2016 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 17/01/2024 at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal, on this date: 13/12/2023)
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్
లక్ష్మీపురం బ్రాంచ్
డి.నెం.5-91, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు , పిన్ : 522 007.

స్వాధీనత ప్రకటన
APPENDIX - IV (Rule-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12)లోని 8వ మరియు 9వ నిబంధనలను అనుసరించి **ఇండియన్ బ్యాంక్‌కు** సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ మా శాఖ యొక్క **ఋణగ్రహీత/హామీదారు : శ్రీమతి దానబోయిన లక్ష్మి, భర్త : శ్రీ దానబోయిన బాలకృష్ణ,** డి.నెం.19-15-161-1, 4/1, ఐ.పి.డి కాలనీ, సంగడిగుంట, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్, **2. యజమానియైన మరణించిన శ్రీ దానబోయిన బాలకృష్ణ (మరణించిన తేది.05.06.2023)** వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు : **శ్రీమతి దానబోయిన లక్ష్మి,** డి.నెం.19-15-161-1, 4/1, ఐ.పి.డి కాలనీ, సంగడిగుంట, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్. **మరొక చిరునామా : 1. శ్రీమతి దానబోయిన లక్ష్మి, భర్త : శ్రీ దానబోయిన బాలకృష్ణ,** ఫ్లాట్ నెం.207, శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, సిని స్క్వేర్ థియేటర్ వెనుక, అమరావతి రోడ్, గుంటూరు-522034. **2. యజమానియైన మరణించిన శ్రీ దానబోయిన బాలకృష్ణ (మరణించిన తేది.05.06.2023)** వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు : **శ్రీమతి దానబోయిన లక్ష్మి,** ఫ్లాట్ నెం.207, శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, హనుమాన్ నగర్, సిని స్క్వేర్ థియేటర్ వెనుక, అమరావతి రోడ్, గుంటూరు-522034. వారిని **లక్ష్మీపురం బ్రాంచ్** నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ.22,03,854.00 (అక్షరాలా ఇరవై రెండు లక్షల మూడు వేల ఎనిమిది వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11.12.2023** న ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. సదరు నోటీసు **తేది.22.12.2023న** ప్రతికలలో ప్రచురించబడినది.

బకాయిసొమ్ము చెల్లించుటలో ఋణగ్రహీత మరియు హామీదారు విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.**22.02.2024** న **స్వాధీనతలోనికి** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు మరియు హామీదారు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **తేది.21.02.2024 నాటికి రూ.22,44,054 (అక్షరాలా ఇరవై రెండు లక్షల నలభై నాలుగు వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ ఇతర ఖర్చులతో సహా **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ 1 : గుంటూరు జిల్లా, కొరిటెపాడు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గోరంట్ల పంచాయితీ పరిధి, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, గుంటూరు సిటీ, కొరిటెపాడు, పట్టా నెం.1038, కొరిటెపాడు గ్రామంలో డి.నెం.138 వద్ద మొత్తం 8.49 సెంట్లులో ఎ.1.58 సెంట్లులో మొత్తం 7050 చ॥గ॥లలో 2256.79 చ॥గ॥లు స్థలం నందు **"శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్"** నిర్మాణం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** హక్కుదారుల మిగిలిన ఆస్తి -224'-9", **దక్షిణం** : 30' అడుగుల వెడల్పు గల రోడ్-92'-0", **పడమర :** ఎమ్. తిరుపతయ్య గారికి చెందిన ఆస్తి 217'-0", **ఉత్తరం :** కె. వీరా రెడ్డి గారికి చెందిన ఆస్తి-92'-0".
పై హద్దుల మధ్య విస్తీర్ణం 2256.79 చ॥గ॥లు లేదా 1887.64 చ॥మీ॥లు స్థలం మరియు అందుగల అన్ని ఈజుమెంటరీ మరియు అనుభవించు హక్కులు మొ॥నవి. వాటితో సహా.

ఐటమ్ 2 : పైన పేర్కొన్న ఐటమ్ 1 షెడ్యూలు స్థలం నందు ఉన్న **"శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్"** అపార్ట్‌మెంట్ నిర్మాణము నందు గల 32.239 చ॥గ॥లు లేదా 26.95 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు ప్రొపోర్షనేట్ వాటా కలిగి, ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి), మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.207 యావత్తు ఆస్తినకు **హద్దులు: తూర్పు :** గ్రౌండ్ నందు ఓపెన్ ఏరియా, **దక్షిణం :** గ్రౌండ్ నందు ఓపెన్ ఏరియా, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.208 మధ్య ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య చెప్పబడిన **"శ్రీ వాసవి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్"** అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.207 నందు అన్ని సౌకర్యాలు మరియు సాధారణ ఉమ్మడి హక్కులు, ఈజుమెంటరీ హక్కులు మొ॥నవి వాటితో సహా.

తేది : 22.02.2024 — **సం/-అధీకృత అధికారి**
ప్రదేశం : లక్ష్మీపురం — **ఇండియన్ బ్యాంక్**

JM FINANCIAL

జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్: U67190MH2007PLC74287
నమోదిత కార్యలయం: 7వ అంతస్తు, సినెర్జీ, అప్ప సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిల్లై-022-6224 1676, వెబ్‌సైట్ : www.jmfinancialarc.com

ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి అమ్మకం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2022 ("సర్ఫేసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1) (బి) క్రింద పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లోన్ పూల్ అసైన్ చేయబడిన (క్రింద పేర్కొన్న లోన్లతో సహా) అంతర్లీనతతో కలిపి దానిపై క్రెడిట్ చేయబడిన సెక్యూరిటీ ఇంట్రస్ట్‌తో పాటు అన్నీ హక్కులు, టైటిల్ మరియు దానిపై వడ్డీ, జెఎమ్ఎఫ్ ఎఆర్‌సి (జెఎమ్)కి అనుకూలంగా అనుసరించి తేది 29 మార్చి, 2023 నాటి వైడ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ("అసైన్‌మెంట్ అగ్రిమెంట్") అనుసరించి (ఇక్కడ అసైనీగా సూచిస్తారు) జెఎమ్ఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిసుంది. అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ ప్రకారం అన్ని కార్యాచరణ మరియు విధానాల ప్రక్రియలను సులభతరం చేయడానికి సర్వీస్ ప్రొవైడర్/ కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించడానికి పిసిహెచ్ఎఫ్ఎల్‌కి అధికారం ఉందని మరియు నియమించబడిందని తెలియజేయడం.

సర్ఫేసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇక్కడ క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ని రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు **'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే"** ప్రాతిపదికన భౌతిక స్వాధీనంచేసుకొన్న చేసుకోవడం జరిగినది. స్థిరాస్తి కొనుగోలు కొరకు దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (22.02.2024)
లోన్ కోడ్ నం.: 06600002115, రాజమండ్రి (శాఖ), రాము ముసపం (రుణగ్రహీత), సునీత పద్మిని బండి (సహ రుణగ్రహీత1)	తేది: 24.05.2021, రూ.11,27,720/- (పదకొండు లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521215, కృష్ణాజిల్లా, విస్సనపేట మండలం, విస్సన్నపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న ఆర్.ఎస్.నం.555/17 లో విస్తీర్ణం 290.4 చ.గ.లు. సరిహద్దులు : ఉత్తరం : తుడుం సంతోషరావు ఆస్తి, దక్షిణం : రోడ్డు, తూర్పు : ఎమ్.అనిల్ కుమార్ ఆస్తి మరియు 9 అ.లు. వెడల్పు ఉమ్మడి, పడమర : గద్దల దాసు ఆస్తి.	రూ. 22,20,000/- (ఇరవై రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,22,000/- (రెండు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే)	రూ.18,24,344/- (పద్దెనిమిది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400006375, విజయవాడ (శాఖ), శివ రామకృష్ణ ప్రసాద్ అత్మకూరి (రుణగ్రహీత), శ్రీ రూప పోలుబోయిన (సహ రుణగ్రహీత1)	తేది : 24-09-2021, రూ.19,14,196/- (పంతొమ్మిది లక్షల పద్నాలుగు వేల ఒక వందా తొంభై ఆరు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520008, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం అవిభక్త మరియు పేర్కొనబడని ఉన్న విస్తీర్ణం 31 చ.గ.లు. బయట 217.10 చ.గ.లు.తో పాటు సర్వే నం.27/8, 27/4, ఫ్లాట్ నం.34, సాయి మోహిత్ నిలయంలోని ఒకటవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్.ఎఫ్.-2, డో.నం.18-18 వద్ద మరియు ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై.	రూ. 21,40,000/- (ఇరవై ఒక లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,14,000/- (రెండు లక్షల పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ.25,99,831/- (ఇరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400006953, విజయవాడ (శాఖ), శివలింగయ్య కావటి (రుణగ్రహీత), త్రివేణి తిమ్మశెట్టి (సహ రుణగ్రహీత 1)	తేది : 24.05.2021, రూ.23,69,585/- (ఇరవై మూడు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520007, విజయవాడ, యనమలకుదురు, "శివగంగ ఎన్‌క్లెవ్ టాగోర్ రోడ్డు రెండువ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.ఎస్.ఎఫ్-1తో పాటు ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం 24.83 చ.గ.లు. ఉన్న అవిభక్త మరియు పేర్కొనబడని స్థలం బయట 239 చ.గ.లు. మరియు సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ ఏరియా, పడమర : ఓపెన్ టు స్కై.	రూ. 19,10,000/- (పంతొమ్మిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,91,000/- (ఒక లక్షా తొంభై ఒక వేల రూపాయలు మాత్రమే)	రూ.31,23,866/- (ముప్పై ఒక లక్షల ఇరవై మూడు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400006123, విజయవాడ (శాఖ), వాణి మహేష్ బెజవాడ (రుణగ్రహీత), సరిత బెజవాడ (సహ రుణగ్రహీత 1), రామ సుజాత బెజవాడ (సహ రుణగ్రహీత 2)	తేది : 14.06.2021, రూ.23,87,542/- (ఇరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520007, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం వద్ద ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం 35 చ.గ.లు. ఉన్న అవిభక్త మరియు పేర్కొనబడని స్థలం బయట 260 చ.గ.లు.తో పాటు సర్వే నం.14లో బెజవాడ వాణి మహేష్ నిలయం యొక్క గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.202, పాత డో.నం.21-79, ప్రస్తుత డో.నం.25 మరియు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : లిఫ్ట్ మరియు మెట్లు, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై. సేల్ డీడ్ ప్రకారం ఆ ఫ్లాట్ నంబరు పేర్కొనబడిందని దయచేసి గమనించండి.	రూ. 22,90,000/- (ఇరవై రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,29,000/- (రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	రూ. 34,74,338/- (ముప్పై నాలుగు లక్షల డెభై నాలుగు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 29.03.2024, ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో),
బిడ్ సమర్పణకు చివరి తేది: 28.03.2024, సా॥ 4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక శరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి అమ్మకం కొరకు అందించబడిన లింక్ https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లేదా https://www.bankauction.in ని చూడండి.

సర్ఫేసీ యాక్ట్ క్రింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు చట్టపరమైన 30 రోజుల అమ్మకం నోటీసు

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారు సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వేలం తేదీకి ముందు వరకు వచ్చిన వడ్డీతో పూర్తిగా చెల్లించాలని గమనించగలరు, విఫలమైతే ఏ ఆస్తిని వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే. రుణగ్రహీత/హామీదారుల నుండి వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందబడింది.

తేది: 25.02.2024 — సం/- (అధీకృత అధికారి),
ప్రదేశం: కృష్ణ, విజయవాడ — (అరణ్య-ట్రస్ట్)

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. ఫోన్ : 98312 00669
ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ మెస్సర్స్ లక్ష్మి ట్రేడర్స్, (ఖాతా నెం.0195008700011871, 019500EG00000142) 4-20-16/1/1/3 లేన్, సిద్ధార్థనగర్, గుంటూరు-522006.

భాగస్వాములుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : పార్టనర్ - 1 : గద్దే శివరామకృష్ణ (మేనేజింగ్ పార్టనర్), 5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు-522616 మరియు **పార్టనర్ -2 : గద్దే భాగ్యలక్ష్మి, భర్త : శివరామకృష్ణ,** డి.నెం.5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు-500014 (భాగస్వామి).
బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు (019500)

డిమాండ్ నోటీసు తేది : 13-10-2023 ప్రకారం **తేది.31-01-2024** నాటికి బకాయి **రూ.1,87,47,058.10** పై **(అక్షరాల ఒక కోటి ఎనభై ఏడు లక్షల నలభై ఏడు వేల యాభై ఎనిమిది రూపాయల పది పైసలు మాత్రమే)** మరియు **తేది.01-02-2024** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 21.12.2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 12-03-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | **బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-**

ఇ-వేలం తేది, సమయం: 13-03-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.88/2020, తేది.06-01-2020తో గల డాక్యుమెంట్ నెం.7949/2018, తేది.19-11-2018 ప్రకారం శ్రీమతి గద్దే భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, కృష్ణారెడ్డి డొంక, యన్‌టిఆర్ కాలనీ, బ్లాకు నెం.01, ఎల్.పి.నెం. 55/96/జి1, సమీప డి.నెం.1-902, డి.నెం.114, ప్లాటు నెం.07 తో 182.29 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు మరియు అందలి క్రింది అంతస్థు జిఐ షెడ్ రూఫ్ యావదాస్థికను **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.22 , **పడమర :** 40 అ.లు వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.08, **దక్షిణం :** ప్లాటు నెం.06. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.102806.164139** మరియు **ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.88/2020, తేది.06-01-2020తో గల డాక్యుమెంట్ నెం.7947/2018, తేది.19-11-2018 ప్రకారం శ్రీమతి గద్దే భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి :** గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, కృష్ణారెడ్డి డొంక, యన్‌టిఆర్ కాలనీ, బ్లాకు నెం.01, ఎల్.పి.నెం. 55/96/జి1, సమీప డి.నెం.1-902, డి.నెం.114, ప్లాటు నెం.08 తో 222.69 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు మరియు అందలి క్రింది అంతస్థు జిఐ షెడ్ రూఫ్ గోడౌన్ యావదాస్థికను **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.09, **పడమర :** 40 అ.లు వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 33 అ.లు వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం.07. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.102806, 80.164139**	రూ. 54.50 లక్షలు	రూ. 5.45 లక్షలు
ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.88/2020, తేది.06-01-2020తో గల డాక్యుమెంట్ నెం.6478/2019, తేది.24-09-2019 ప్రకారం శ్రీమతి గద్దే భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, లొకాలిటీ ఏఎమ్‌జి స్కూల్ వెనుక, యన్‌టిఆర్ కాలనీ, బ్లాకు నెం.01, ఎల్.పి.నెం.147/82, సమీప డి.నెం.1-889/2, పురుషోత్తపట్నం డి.నెం.113/జి & 113/ఎఫ్, ప్లాటు నెం.01 తో 320 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్థికను **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.20, **పడమర :** 30 అ.లు బజారు రోడ్డు, **ఉత్తరం :** 33 అ.లు బజారు రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం.02. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.104819, 80.165559**	రూ. 37.00 లక్షలు	రూ. 3.70 లక్షలు
ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.88/2020, తేది.06-01-2020తో గల డాక్యుమెంట్ నెం.5116/2019, తేది.30-07-2019 ప్రకారం శ్రీమతి గద్దే భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, లొకాలిటీ ఏఎమ్‌జి స్కూల్ వెనుక, యన్‌టిఆర్ కాలనీ, బ్లాకు నెం.01, ఎల్.పి.నెం.147/82, సమీప డి.నెం.1-889/2, పురుషోత్తపట్నం డి.నెం.113/జి & 113/ఎఫ్, ప్లాటు నెం.03 తో 320 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్థికను **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.18, **పడమర :** 33 అ.లు బజారు రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.02, **దక్షిణం :** ప్లాటు నెం.04. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.104819, 80.165559**	రూ. 37.00 లక్షలు	రూ. 3.70 లక్షలు
ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.88/2020, తేది.06-01-2020తో గల డాక్యుమెంట్ నెం.5117/2019, తేది.30-07-2019 ప్రకారం శ్రీమతి గద్దే భాగ్యలక్ష్మి గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, లొకాలిటీ ఏఎమ్‌జి స్కూల్ వెనుక, యన్‌టిఆర్ కాలనీ, బ్లాకు నెం.01, ఎల్.పి.నెం.147/82, సమీప డి.నెం.1-889/2, పురుషోత్తపట్నం డి.నెం.113/జి & 113/ఎఫ్, ప్లాటు నెం.17 తో 331 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్థికను **హద్దులు : తూర్పు :** 10 చ.గ.లు వెడల్పు డొంక, **పడమర :** ప్లాటు నెం.04, **ఉత్తరం :** ప్లాటు నెం.18, **దక్షిణం :** ప్లాటు నెం.16. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.104819, 80.165559**	రూ. 37.00 లక్షలు	రూ. 3.70 లక్షలు
అమ్మకం సర్టిఫికెట్ నెం.3566/2020, తేది.24-07-2020 ప్రకారం గద్దే శివరామకృష్ణ, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, పుల్లారావు బైపాస్ రోడ్డు, ఏఎమ్‌జి స్కూల్ వెనుక, యస్.నెం.113/జి3, 113/ఎఫ్1, మున్సిపల్ ఎల్.పి.నెం.147/1982, సమీప డి.నెం. 1-889/2, ప్లాటు నెం.04 తో 320 చ.గ.లు విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్థికను **హద్దులు : తూర్పు :** వణుకూరి శ్రీనివాసరెడ్డి గారి ప్లాటు నెం.17 - 40 అడుగులు, **దక్షిణం :** నల్లూరి ఆంజనేయులు గారి ప్లాటు నెం.05 - 72 అడుగులు, **పడమర :** 10 మీటర్లు వెడల్పు రోడ్డు - 40 అడుగులు, **ఉత్తరం :** వణుకూరి శ్రీనివాసరెడ్డి గారి ప్లాటు నెం.03-72 అడుగులు. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.104103, 80.165314**	రూ. 37.00 లక్షలు	రూ. 3.70 లక్షలు

2) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి పూర్ణాకాష్ కాటన్ ట్రేడర్స్, (ఖాతా నెం.0195008700011756, 019500EG00000115, 019500IL00000066)

ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు గద్దే శివరామకృష్ణ, 5-604, కృష్ణారెడ్డి డొంక, చిలకలూరిపేట, గుంటూరు-522626.
హామీదారులు : గద్దే భాగ్యలక్ష్మి, గద్దే శ్రీనివాస రావు, గద్దే వీరమ్మ — బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు (019500)

డిమాండ్ నోటీసు తేది : 28-07-2023 ప్రకారం **తేది.31-01-2024** నాటికి బకాయి **రూ.3,63,10,099.94** పై **(అక్షరాల మూడు కోట్ల అరవై మూడు లక్షల పది వేల తొంభై తొమ్మిది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు **తేది.01-02-2024** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 25.10.2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 12-03-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | **బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-**

ఇ-వేలం తేది, సమయం: 13-03-2024 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
ఆస్థి నెం.1 : అమ్మకం దస్తావేజు నెం.3688/2020, తేది.14-08-2020 ప్రకారం గద్దే భాగ్యలక్ష్మి, భర్త : శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాకు, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం.114, సమీప డోర్ నెం.1-902 లోని లే అవుట్ ప్లాటు నెం.55/96/జి1, చిలకలూరిపేట మున్సిపాలిటీ యొక్క ప్లాటు నెం.21 ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.20, **దక్షిణం** : 40' వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.22, **ఉత్తరం :** రాచుమల్లు లీలా వెంకట భవాని గారికి చెందిన ప్లాటు నెం.10 యొక్క స్థలము. పై హద్దుల మధ్య 230.26 చ.గ.లు లేదా 195 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.102918, 80.164278**	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
ఆస్థి నెం.2 : అమ్మకం దస్తావేజు నెం.3667/2020, తేది.14-08-2020 ప్రకారం గద్దే భాగ్యలక్ష్మి, భర్త : శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 1వ బ్లాకు, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం.114, సమీప డోర్ నెం.1-902 లోని లే అవుట్ ప్లాటు నెం.55/96/జి1, చిలకలూరిపేట మున్సిపాలిటీ యొక్క ప్లాటు నెం.22 ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాటు నెం.21, **దక్షిణం** : 40' వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.6, 7, **ఉత్తరం :** బచ్చు నాగ వెంకట అన్నపూర్ణ గారికి చెందిన ప్లాటు నెం.9 యొక్క స్థలము. పై హద్దుల మధ్య 230.26 చ.గ.లు లేదా 195 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.102918, 80.164278**	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
ఆస్థి నెం.3 : అమ్మకం దస్తావేజు నెం.1288/1996, తేది.06-05-1996 ప్రకారం గద్దే శివరామకృష్ణ, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరున గల ఆస్థి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మండలం, కృష్ణారెడ్డి డొంక, డీకెమెన్ నగర్, అసెస్‌మెంట్ నెం.1020017426, పాత అసెస్‌మెంట్ నెం.4360, రెవెన్యూ వార్డు నెం.04, బ్లాకు నెం.05, డోర్ నెం.5-604, పురుషోత్తపట్నం డి.నెం.102/6 వద్ద 208.50 చదరపు గజములు విస్తీర్ణం గల భూమి అందలి ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్థికను **హద్దులు : తూర్పు :** గణేషుని పెద్దబ్బాయి గారికి చెందిన భూమి, **దక్షిణం :** 20 అ.లు వెడల్పు రోడ్డు, **పడమర :** గద్దే శ్రీనివాసరావు గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** అనుమోలు అంజి రెడ్డి & అకి వీరభద్రుడు & ఇతరులకు చెందిన భూమి. పై హద్దులమధ్య 208.50 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు దానిపై గల నిర్మాణాలు. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.098909, 80.165956**	రూ. 60.50 లక్షలు	రూ. 6.05 లక్షలు
ఆస్థి నెం.04 : అమ్మకం దస్తావేజు నెం.158/2008, తేది.17-01-2008 ప్రకారం గద్దే శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు & గద్దే వీరమ్మ గార్ల పేరున గల ఆస్థి : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, 5వ బ్లాకు, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం.102/6, పాత డోర్ నెం.5-516, క్రొత్త డోర్ నెం.5-604/2, డికెమెన్ నగర్, కృష్ణారెడ్డి డొంక లో గల 212.00 చదరపు గజములు విస్తీర్ణం గల భూమి అందలి ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్థికను **హద్దులు : తూర్పు :** గద్దే శివరామకృష్ణ గారికి చెందిన ఇంటి స్థలము, **దక్షిణం :** 20 అ.లు వెడల్పు రోడ్డు, **పడమర :** జొన్నల అప్పిరెడ్డి గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** అకి వీరభద్రుడు & ఇతరులకు చెందిన భూమి. పై హద్దుల మధ్య 212 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు దానిపై గల నిర్మాణాలు. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.098909, 80.165956**	రూ. 56.00 లక్షలు	రూ. 5.60 లక్షలు
ఆస్థి నెం.07 : అమ్మకం దస్తావేజు నెం.2180/2011, తేది.11-03-2011 ప్రకారం గద్దే భాగ్యలక్ష్మి, భర్త : శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలోని, బ్లాకు నెం.1, సమీప డోర్ నెం.1-90 మరియు పురుషోత్తపట్నం గ్రామం డి.నెం.506/24 లోని 484 చ.గ.లు విస్తీర్ణం గల ఆస్థి. **హద్దులు : తూర్పు :** గోపిదేశి సామ్రాజ్యం గారికి చెందిన స్థలము, **దక్షిణం :** గద్దే శివరామకృష్ణ గారికి చెందిన స్థలము, **పడమర :** చుండు లలితాదేవి గారికి చెందిన స్థలము, **ఉత్తరం :** దేవాలయ భూమి. పై హద్దుల మధ్య 484 చ.గ.లు విస్తీర్ణం గల భూమి. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.112000, 80.143500**	రూ. 15.00 లక్షలు	రూ. 1.50 లక్షలు
ఆస్థి నెం.08 : అమ్మకం దస్తావేజు నెం.3103/2014, తేది.19-06-2014 ప్రకారం గద్దే భాగ్యలక్ష్మి, భర్త : శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయితీ ఏరియా లోని బ్లాకు నెం.9 మరియు డి.నెం.491 లోని 145 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములో ఏసిసి జింక్ షీట్ ఇల్లు ఆస్థి. **హద్దులు : తూర్పు :** గుత్తి పూర్ణచంద్రరావు గారికి చెందిన స్థలము, **దక్షిణం :** గద్దే శివరామకృష్ణ గారికి చెందిన ఇల్లు, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** పంచాయితీ బజారు. పై హద్దుల మధ్య 145 చ.గ.లు లేదా 121.8 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములోని ఏసిసి జింక్ షీట్ ఇల్లు అన్ని ఉపకరములతో కలదు. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.118800, 80.172700**	రూ. 17.50 లక్షలు	రూ. 1.75 లక్షలు
ఆస్థి నెం.09 : అమ్మకం దస్తావేజు నెం.2179/2011, తేది.11-03-2011 ప్రకారం గద్దే శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా పరిధిలోని, 1వ బ్లాకు, పురుషోత్తపట్నం గ్రామ డి.నెం.506/24 లోని 677.6 చ.గ.లు లేదా 569.18 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము ఆస్థి. **హద్దులు : తూర్పు :** గోపిదేశి సామ్రాజ్యం గారికి చెందిన భూమి, **దక్షిణం :** ఇంటూరి మహాలక్ష్మమ్మ గారి నుండి ఇతరులకు విక్రయించిన భూమి, **పడమర :** చుండు లలితాదేవి గారికి చెందిన భూమి, **ఉత్తరం :** గద్దే భాగ్యలక్ష్మి గారికి చెందిన భూమి. పై హద్దుల మధ్య 677.6 చ.గ.లు లేదా 569.18 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.112000, 80.143500**	రూ. 21.00 లక్షలు	రూ. 2.10 లక్షలు
ఆస్థి నెం.10 : అమ్మకం దస్తావేజు నెం.6536/2013, తేది.21-12-2013 ప్రకారం గద్దే శివరామకృష్ణ గారి పేరున గల ఆస్థి : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ పంచాయితీ, గణపవరం గ్రామ డి.నెం.491 లోని పాత డోర్ నెం.9-12-1, క్రొత్త డోర్ నెం.9-1-2 తో గల 242 చ.గ.లు లేదా 203.28 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములో జింక్ షీటు షెడ్డు ఆస్థి. **హద్దులు : తూర్పు :** గుత్తి పూర్ణచంద్రరావు గారికి చెందిన భూమి, **దక్షిణం :** కె.మల్లిఖార్జునరావు గారికి చెందిన భూమి, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** పెదవల్లి రాజకుమార్ & ఇతరులకు చెందిన భూమి. పై హద్దుల మధ్య 242 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు దానిపై నిర్మాణాలు. **లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.118800, 80.172700**	రూ. 26.50 లక్షలు	రూ. 2.65 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) **సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.**
2) ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.13-03-2024, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు** నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం : విజయవాడ, తేది : 22-02-2024 — **సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్**



సీతాకోక చిలుక



రంగు రంగుల చిలుక
రమ్యమైన చిలుక
సీతాకోక చిలుక


మా పెరటికి వచ్చింది
పూదోటలో తిరిగింది
పూలపై వాలింది

మకరందం తాగింది
తన వెంట తిప్పింది
కనువిందు చేసింది

వీధి పొడవునా
పరిగెత్తించింది
అలసటనే ఇచ్చింది

పట్టుకునే లోగా
చిక్కినట్టే చిక్కి
తుర్రుమని ఎగిరింది!

- కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన అంకెలను వరుసగా కలిపితే, అందమైన పిల్లి బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.

నేను గీసిన బొమ్మ





ఒడుగు సనిత్,
10వ తరగతి, నర్సాపురం బి.సి బాయ్స్ హాస్టల్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అమ్మా నాన్న ఓ 'అమ్మాయి' కథ!



'అమ్మా, నాన్న.. నేను మీతో ఒక విషయం చెప్పాలి. ఈ విషయం ఎప్పటి నుంచో మీతో చెప్పాలనుకుంటున్నాను. కానీ, మీరు ఎలా స్పందిస్తారో తెలియక ధైర్యం చేయలేదు. ఇక ఆలస్యం చేయదలచుకోలేదు. నేను మీరనుకుంటున్నట్లు లేను. నేను.. మీ కలలు, కోరికలు తీర్చే బిడ్డను కాను. ఒక్క మాటలో చెప్పాలంటే, నేను మీరు చూస్తున్న వ్యక్తిని కాదు. నాలో మరొకరు ఉన్నారు. అదే నేను. ఆ నేను ఎప్పుడూ మీ గౌరవానికి భంగం కలిగించను. ఎవరి దగ్గరా చేయి చాచను. ఏ తప్పుడు పనులూ చేయను. ఇది నాకు నేనుగా పెట్టుకున్న నియమం. నా ప్రయాణంలో నాలాంటి వారి కోసమే కాదు, ఎంతోమంది అభాగ్యుల గౌరవప్రద జీవితాల కోసం కృషి చేస్తాను..' అని ఓ ఉత్తరం రాసి ఇంటి నుంచి బయటికి వచ్చింది నందితా శేఖర్.

కర్నూలు ఆత్మకూరులో ఓ చిన్న గ్రామంలో జన్మించింది నందిత. జోసెఫ్ శేఖర్, మంజుల గారాల కొడుకుగా, వంశాన్ని ఉద్ధరించే వంశోద్ధారకుడిగా తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఆ తల్లీదండ్రి. పేదరికంతో బాధపడుతూ బిడ్డల చదువుల కోసం పస్తులు పడుకున్న తల్లిదండ్రులు వారు. బిడ్డలకు ఏ కష్టం వచ్చినా తల్లడిల్లిపోయే సున్నిత మనస్సులు వారివి. 'అమ్మానాన్న చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునేవారు. చెల్లి పుట్టిన తరువాత, నన్ను అమ్మమ్మ దగ్గరకు పంపారు. అక్కడే నా బాల్యం గడిచింది. అప్పటి నుంచే నేను భిన్నంగా ఆలోచించేవాడిని. ఆ విషయం ఎవరికీ చెప్పలేదు. అమ్మతో చెప్పినప్పుడు, తను చాలా మామూలుగా ఉండేది. 'నువ్వు ఎలా ఉంటావో అలానే ఉండు. ఎందుకు భయం? ఎవరి కోసమో నీ గుర్తింపును వదులుకోకు' అని అమ్మ చెప్పిన మాటలు నాలో ఎక్కడ లేని ధైర్యం నింపేవి. నాన్నతో మొదటిసారి విషయం చెప్పినప్పుడు ఆయన కూడా అలాగే స్పందించారు. అమ్మానాన్న అలా ప్రవర్తిస్తారని నేనసలు ఊహించలేదు. నాలాంటి



వారికి దొరకని అమ్మానాన్న నాకు దొరికారు. సమాజం గురించి వారు భయపడలేదు. నన్ను నన్నుగా గుర్తించారు. నా వ్యక్తిత్వాన్ని నమ్మారు' అంటూ అమ్మానాన్న గురించి చెబుతున్న నందిత ఎవరో ఇప్పటికే అర్థమై ఉంటుంది. ఆమె ట్రాన్స్‌జెండర్.



డిగ్రీ చదివిన నందిత ఆ ఉత్తరం రాసిన రోజు ఆ ఇంట్లో వాతావరణం చాలా గంభీరంగా మారిపోయింది. ఆరోజు ఒకటి వస్తుందని ఆ తల్లీదండ్రీ



ముందే ఊహించినా ఎందుకో ఆ క్షణం వాళ్ల హృదయాలు బరువెక్కాయి. ఒక్కడే కొడుకని, వంశాన్ని ఉద్ధరించేవాడవుతాడని నందితపై ఎన్నో కలలు పెట్టుకున్నారు వారు.

'ఉత్తరం చదువుతున్నప్పుడు నాకు దు:ఖంతో అక్షరాలు కనిపించలేదు. తల ఎత్తి పైకి చూడలేకపోయాను. కానీ నా బిడ్డ ఆ ఉత్తరంలో రాసినట్లుగానే ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఉన్నత వ్యక్తిత్వంతో మెలుగుతున్నాడు. నాన్న ఇంటి పేరు నిలబెట్టే కొడుకుగా కాదు.. నాన్న పేరును ప్రపంచానికి తెలియజేసేలా ప్రవర్తిస్తున్నాడు. తను చేసే ప్రతి పనిలో 'నేనున్నాన'నే ధైర్యం వచ్చేలా తన పేరుతో నా పేరును జోడించిన నా బిడ్డ నేను గర్వపడేలా చేస్తున్నాడు' అంటూ నందిత గురించి జోసెఫ్ చెబుతున్నప్పుడు ఆ మాటల్లో ఎంతో ఆనందం ధ్వనించింది. ఈ మాటలను బట్టే ఆ తండ్రి ఎంత ఉన్నత వ్యక్తిత్వం గలవారో అర్థమౌతుంది.

'మా కుటుంబంలో అందరూ ఆడపిల్లలే. తను ఒక్కడే మగబిడ్డ. దీంతో వాడిపై మా బంధువులు కూడా చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ వాడు అందరిలా కాకుండా భిన్నంగా పెరిగాడు. 'అమ్మా నేనెవరిని? నాకు అమ్మాయిలా ఉండాలనిపిస్తోంది' అని నాతో ఎన్నో సార్లు చెప్పేవాడు. ఆ మాటలు చెప్పినప్పుడల్లా 'నీకెలా అనిపిస్తే అలా ఉండు' అని సమాధానం చెప్పేదాన్ని. వాడు మగవాడా? ఆడబిడ్డా? అని ఆలోచించేముందు.. వాడు మా బిడ్డ.. వాడికి మేము మద్దతుగా నిలబడాలి. వాడి ప్రతి పనిలో మేము తోడుండాలి' అని మా భార్యాభర్తలం ఆలోచించాం. ఆ దిశగానే వాడికి ధైర్యం నూరిపోశాం. ఉద్యోగం వెతుక్కుంటానని 2020లో హైద్రాబాద్ వెళ్లాడు. అక్కడ నుంచి వచ్చేటప్పుడు తన గత జీవితాన్ని పూర్తిగా వదిలిపెట్టి, నందితగా మారిపోయి తిరిగివచ్చాడు. ఆ రోజు వాడి ముఖంలో నిండైన ఆత్మవిశ్వాసం నాకు స్పష్టంగా కనిపించింది. అంతకుముందు ఏదో తెలియని భయంతో వెలవెలపోయి ఉండేవాడు. తను ఏం చేయాలనుకున్నాడో.. ఏ దారిలో నడవాలనుకున్నాడో ఆ దారిలో నడుస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్న వాడిని ఈ రోజు మేమే కాదు, మా బంధువులు కూడా స్వీకరించారు. అబ్బాయా? అమ్మాయా అని కాదు.. గొప్ప వ్యక్తిత్వం ఉన్న వాడిగా ఎదుగుతున్న నా బిడ్డను చూసి గర్వపడని క్షణం లేదు' అని తల్లి మంజుల నందిత గురించి చెబుతున్నప్పుడు ఆమె మాటల్లో వెలకట్టలేని సంతోషం తొణికిసలాడింది.

కరోనా సమయంలో నందిత తను కోరుకున్న ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ ప్రయాణంలో ఎన్నో అవమానాలు.. అయినా వెనుకంజ వేయలేదు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ వ్యక్తిగా తన వారి తరపునే కాక, షెడ్యూలు కులాలు, తరగతులు, నిరాశ్రయులు, అనాథలు, శరణార్థులకు మద్దతుగా నిలుస్తున్నారు. తెలుగు రాష్ట్రాలే కాక, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్, ఛత్తీస్‌గఢ్ వంటి 9 రాష్ట్రాల్లో మానవ హక్కుల కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు నందిత అంటే ట్రాన్స్‌జెండర్ కాదు.. మానవ హక్కుల కార్యకర్తగా గుర్తుంచుకునే స్థాయికి ఎదిగారు.

'నేను అమ్మానాన్నను గెలిచాను. కుటుంబాన్ని సాధించాను. కానీ ఈ సమాజం నాలాంటి వారి పట్ల ప్రవర్తించే తీరును మాత్రం మార్చలేకపోతున్నాను. ఉన్నత స్థానానికి ఎగబాకినా అద్దె ఇంటి కోసం నానా పాట్లు పడుతున్నాను. ఈ ప్రయాణం ప్రారంభించిన మొదట్లో తిండిలేక పస్తులు పడుకున్నాను. అంత దీనస్థితిలో కూడా నన్ను నేను ఎప్పుడూ దిగజార్చుకోలేదు. నేను, నా కుటుంబానికి భారంగా కాదు, గౌరవంగా నిలవాలని నిర్ణయించుకున్నాను. నేను చేసిన సేవలను గుర్తించి ఇటీవలె గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ (జిహెచ్ఆర్‌టి) తరపున గౌరవ డాక్టరేట్ అందుకున్నాను (ప్రస్తుతం నందిత జిహెచ్ఆర్‌టిలో నేషనల్ ఉమెన్ ప్రెసిడెంట్ బాధ్యతల్లో ఉన్నారు). అవార్డు ప్రదానం రోజున నాన్న వచ్చారు. మా నాన్న ఇతనే అని అందరి ముందూ చెప్పినప్పుడు సభా ప్రాంగణమంతా చప్పట్లతో మార్మోగిపోయింది. ఆ క్షణం, నాకు కలిగిన ఆనందం మాటల్లో చెప్పలేను. అమ్మా నాన్న ఇచ్చిన ప్రోత్సాహం వల్లే నేను ఇదంతా సాధించాను. వాళ్లు నన్ను నన్నులా గుర్తించారు..' అని చెబుతున్న నందిత, జోసెఫ్, మంజుల జీవితం ఎంతోమందికి ఆదర్శం. అమ్మానాన్నగా బిడ్డకు మద్దతుగా నిలిచిన ఈ తల్లిదండ్రులు లింగత్వ పరీక్ష ఎదుర్కొంటున్న ఎంతోమంది బిడ్డల కుటుంబాల్లో ధైర్యాన్ని నింపుతున్నారు.

- జ్యోతిర్మయి

27న రామ్‌చరణ్ కొత్త మూవీ ఫస్ట్ లుక్ విడుదల



హీరో రామ్‌చరణ్ కొత్త సినిమా మార్చిలో ప్రారంభం కానుంది. ఇప్పటికే రామ్‌చరణ్–శంకర్ కాంబినేషన్‌లో 'గేమ్‌ఛేంజర్' సినిమా షూటింగ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో తాజాగా ఆర్‌సి16 మూవీ గురించిన కీలక సమాచారాన్ని చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ సినిమాకు వచ్చే నెలలో పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపింది. సినిమాటోగ్రాఫర్‌గా రత్నవేలును ఎంపిక చేశామని పేర్కొంది. ఈనెల 24న రత్నవేలు పుట్టినరోజు కావటంతో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ విషయాన్ని శనివారం ప్రకటించింది. ఈ సినిమాలో కన్నడ హీరో శివరాజ్‌కుమార్, హీరోయిన్ జాన్వీకపూర్ కూడా నటిస్తున్నట్లుగా సమాచారం. ఉత్తరాంధ్ర బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా తీయబోతున్నారు. ఇప్పటికే ఆ యాస బాగా మాట్లాడగలిగే నటీనటుల కోసం ఇప్పటికే ఆడిషన్స్ జరిగాయి. ప్రీ ప్రొడక్షన్ వర్కు కూడా జరుగుతోందని సమాచారం. ఈనెల 27న అభిమానులకు కానుకగా ఫస్ట్‌లుక్ విడుదల చేయటానికి చిత్రబృందం ఏర్పాట్లు చేస్తోంది.

జురెల్, కుల్దీప్‌పైనే ఆశలు

- జైస్వాల్ అర్ధసెంచరీ
- ఇండియా 219/7
- ఇంగ్లండ్‌తో నాల్గోటెస్ట్

రాంచీ : ఓపెనర్ యశస్వి జైస్వాల్(73) అర్ధ సెంచరీకి తోడు వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(30నాటౌట్), కుల్దీప్ యాదవ్(17నాటౌట్) అద్భుత పోరాటంతో టీమిండియా రెండోరోజు ఆట నిలిచే సమయానికి 7వికెట్లు నష్టపోయి 219పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 134 పరుగులు వెనకబడి ఉంది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్లు షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హర్ట్లే రెండు వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాసించారు. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 302పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ మరో 51పరుగులు జతచేసి చివరి మూడు వికెట్లను కోల్పోయింది. చివరి మూడు వికెట్లను ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చేజిక్కించుకున్నాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్(122 నాటౌట్) అజేయంగా క్రీజ్‌లో నిలిచాడు. జడేజాకు నాలుగు, ఆకాశ్ దీప్‌కు మూడు, సిరాజ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసిన భారత్‌కు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. ఇన్నింగ్స్ మొదలైన కాసేపటికే కెప్టెన్ రోహిత్ శర్మ(2)ను ఆండర్సన్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత యశస్వి(73), శుభ్‌మన్ గిల్(38) ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించారు. వీరిద్దరూ 2వ వికెట్‌కు 82పరుగులు జతచేశారు. ఆ తర్వాత బషీర్ సూపర్ డెలివరీతో గిల్‌ను ఔట్ చేశాడు. రజత్ పాటిదార్(17), రవీంద్ర జడేజా(12)లనూ బషీర్ పెవీలియన్‌కు చేర్చడంతో 130పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో సెంచరీ దిశగా దూసుకెళ్తున్న జైస్వాల్‌ను బౌల్డ్ చేసిన బషీర్ భారత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. సర్ఫరాజ్ ఖాన్(14), రవిచంద్రన్ అశ్విన్(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో టీమిండియా 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, కుల్దీప్‌లు పట్టుదలగా ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఎనిమిదో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఇంగ్లండ్ బౌలర్లు బషీర్‌కు నాలుగు, హార్డ్‌లీకి రెండు, ఆండర్సన్‌కు ఒక వికెట్ దక్కాయి.



ధృవ్ జురెల్ (30బ్యాటింగ్)

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 353ఆలౌట్


ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)బషీర్ 73, రోహిత్ (సి)ఫోక్స్ (బి)ఆండర్సన్ 2, శుభ్‌మన్ (ఎల్‌బి) బషీర్ 38, పటీధర్ (ఎల్‌బి)బషీర్ 17, జడేజా (సి)పోప్ (బి)బషీర్ 12, సర్ఫరాజ్ (సి)రూట్ (బి)హార్ట్‌లీ 14, జురెల్ (బ్యాటింగ్) 30, అశ్విన్ (ఎల్‌బి)హార్ట్‌లీ 1, కుల్దీప్ (బ్యాటింగ్) 17, అదనం 15. (73ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 219పరుగులు. **వికెట్ల పతనం:** 1/4, 2/86, 3/112, 4/130, 5/161, 6/171, 7/177 **బౌలింగ్:** ఆండర్సన్ 12-4-36-1, రాబిన్సన్ 9-0-39-0, బషీర్ 32-4-84-4, హార్ట్‌లీ 19-5-47-2

'సరిపోదా శనివారం' టీజర్ రిలీజ్



హీరో నాని పుట్టినరోజును పురస్కరించుకుని 'సరిపోదా శనివారం' చిత్రబృదం ఆయన పాత్రను పరిచయం చేస్తూ టీజర్ విడుదల చేసింది. ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియాంక అరుణ్‌మోహన్ కథానాయిక. ఎస్‌జె సూర్య కీలకపాత్ర పోషిస్తున్నారు. 'కోపాన్ని కూడా ఓ పద్ధతిలో చూపించేది నేనే. నా పేరు సూర్య. కోపం చూపించటానికి ఆ ఒక్క రోజు చాలు' అంటూ నాని మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆగస్టు 29న ఈ సినిమా విడుదల కానుంది. బలగం సినిమా దర్శకుడు వేణు దర్శకత్వంలో మరో సినిమాలో నాని నటించబోతున్నారు.

కల్కి 'జస్ట్ ది వార్మ్ అప్'



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898'. ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై చిత్ర బృందం క్లారిటీ ఇచ్చింది. ప్రభాస్‌కు సంబంధించిన 'జస్ట్ ది వార్మ్ అప్' అనే క్యాప్షన్‌తో వీడియో విడుదల చేసింది. మే 9న సినిమాను విడుదల చేస్తామని అందులో ప్రకటించారు. ప్రభాస్‌కు జోడీగా ఈ సినిమాలో దీపిక పదుకొనే నటిస్తున్నారు. ప్రతినాయకుడుగా కమల్‌హాసన్ కనిపిస్తారు. అమితాబ్‌బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



'గామి' ఫస్ట్ సింగిల్ విడుదల

విశ్వక్ సేన్ నటిస్తోన్న 'గామి' చిత్రం నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ విడుదలైంది. 'గమ్యాన్నే..' అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. 'సొమ్మసిల్లిపోయి కూలింది కాలం.. సత్తువంతు లేక ఇంకెంత కాలం.. సన్నగిల్లకుంది ఈ వింత దూరం దిక్కుతోచకుండా ఇంకెంత దూరం..' అంటూ సాగిన ఈ పాటకు సనపతి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. అనురాగ్ కులకర్ణి, స్వీకర్ అగస్తి, సుగుణమ్మ కలిసి పాడారు. స్వీకర్ అగస్తీ సంగీతం అందించాడు. ఇందులో చాందిని చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నాడు. క్రౌడ్ ఫండింగ్‌లో భాగంగా చేసిన ఈ సినిమాకు కార్తీక్ శబరీష్ నిర్మాత.

కిశోర్‌ని దృష్టిలో పెట్టుకునే స్క్రిప్ట్ రాశా..



'మళ్ళీ మొదలైంది' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన టీజీ కీర్తి కుమార్ ప్రస్తుతం వెన్నెల కిశోర్‌తో 'చారి 111' అనే సినిమా చేస్తున్నారు. వెన్నెల కిశోర్ టైటిల్ రోల్ పోషిస్తోన్న ఈ సినిమాలో సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించిన ఈ సినిమా మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు టీజీ కీర్తి కుమార్ చిత్ర విశేషాలు తెలియజేశారు. 'నేను సహాయ దర్శకుడిగా ఎవరి దగ్గరా పని చేయలేదు. ఎడిటర్‌గా నా కెరీర్ స్టార్ట్ చేశా. విజువల్ కమ్యూనికేషన్ కోర్స్ చేశా. టీవీ కమర్షియల్స్, కార్పొరేట్ ఫిలిమ్స్ ఎడిట్ చేశా. కాలేజీ చదివేటప్పుడు పాకెట్ మనీ కోసం టీవీ సీరియల్స్ ఎడిటింగ్ కూడా చేశా. తర్వాత బెంగళూరు వెళ్లి యాడ్ ఫిల్మ్ ఎడిటింగ్ చేశా. సుమారు పదేళ్లు యాడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నాను. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చాను. దర్శకుడిగా నా తొలి సినిమా 'మళ్ళీ మొదలైంది'. ఆ చిత్రంలో 'వెన్నెల' కిశోర్ కమెడియన్ రోల్ చేశారు. ఆ సినిమా చేసేటప్పుడు 'చారి 111' ఐడియా చెప్పాను. ఆయనతో చాలా రోజుల నుంచి ఇటువంటి సినిమా చేయాలని అనుకుంటున్నాను. ఆయన స్క్రిప్ట్ సెండ్ చేయమని అడిగారు. నేరేషన్ ఇవ్వమనలేదు. స్క్రిప్ట్ చదివిన తర్వాత ఓకే చెప్పారు. కిశోర్, మురళీ శర్మ గారిని మనసులో పెట్టుకుని ఈ సినిమా స్క్రిప్ట్ రాశా. భవిష్యత్తులో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తాను."

మెరిసిన మేఘన

యుపి వారియర్స్‌పై రెండు పరుగుల తేడాతో నెగ్గిన బెంగళూరు



బెంగళూరు : మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ఆంధ్ర క్రీడాకారిణి, కృష్ణాజిల్లా నాగాయలంకకు చెందిన సబ్బినేని మేఘన(54), వికెట్ కీపర్ రీచా ఘోష్(62) అర్ధసెంచరీలతో రాణించడంతో యుపి వారియర్స్‌పై మూడు పరుగుల తేడాతో బెంగళూరు జట్టు గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు మహిళలజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 158పరుగులు చేయగా.. ఛేదనలో యుపి వారియర్స్ మహిళల జట్టు 20ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 155పరుగులే చేసి ఓటమిపాలైంది. చివరి ఓవర్లో 11 పరుగులు చేయాల్సి యుపి జట్టు 7పరుగులే చేసింది. తొలుత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు 54 పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో మేఘన క్రీజ్‌లో నిలదొక్కుకొని అర్ధసెంచరీతో కదం తొక్కింది. 44బంతుల్లో 7ఫోర్లు, సిక్సర్‌తో రాణించింది. రీచా ఘోష్(62), స్మృతి మంధాన సారథ్యంలోనే బెంగళూరు జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగింది. గ్రేస్ హ్యారిస్ ఓవర్లో సోఫె డెవిన్(1) ఎల్బీగా ఔటవ్వగా.. కెప్టెన్ స్మృతి మంధాన(13) ఫుల్ షాట్ ఆడబోయి బ్రిందా దినేశ్ చేతికి చిక్కింది. దాంతో, బెంగళూరు జట్టు 36 పరుగులకే ప్రధాన వికెట్లు కోల్పోయింది. యుపి బౌలర్లు గైక్వాడ్‌కు రెండు, హారీస్, మెక్‌గ్రాత్, ఎక్లెస్టోన్, దీప్తి శర్మలకు ఒక్కో వికెట్ దక్కాయి.

ఛేదనలో యుపి కెప్టెన్ హీలీ(5), దినేశ్(18), మెక్‌గ్రాత్(22) నిరాశపరచడంతో యుపి జట్టు 49పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో హ్యారీస్(38), షెహ్రావత్(31) రాణించారు. బెంగళూరు బౌలర్ శోభనకు ఐదు వికెట్లు దక్కాయి.

ఆంధ్ర 172ఆలౌట్

మధ్యప్రదేశ్‌తో క్వార్టర్‌ఫైనల్స్



ఇండోర్: రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 172పరుగులకే కుప్ప కూలింది. ఓవర్‌నైట్ స్కోర్ 9వికెట్ల నష్టానికి 234 పరుగులవద్దే మధ్యప్రదేశ్ జట్టు చివరి వికెట్‌ను కోల్పోయింది. ఆంధ్ర బౌలర్లు శశికాంత్‌కు నాలుగు, నితీశ్ కుమార్‌కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర బ్యాటర్స్ నిరాశపరిచారు. దీంతో మధ్యప్రదేశ్‌కు 62పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఆంధ్రజట్టు కెప్టెన్ రికీ బుయ్(32), కరణ్ షిండే(38), షోయబ్(22), రేవంత్ రెడ్డి(22) మాత్రమే ఆశించిన స్థాయిలో రాణించారు. ఓపెనర్ ప్రశాంత్ కుమార్(0), అశ్విన్ హెబ్బర్(1), హనుమ విహారి (14) ఘోరంగా విఫలమయ్యారు. మధ్యప్రదేశ్ బౌలర్లు కార్తికే య, అనుభవ్ అగర్వాల్‌కు మూడేసి, ఆవేశ్‌ఖాన్, కుల్వంత్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారం భించిన మధ్యప్రదేశ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమ యానికి వికెట్ నష్టపోకుండా 21పరుగులు చేసింది. దీంతో మధ్యప్రదేశ్‌కు ఇప్పటికే 83పరుగుల ఆధిక్యత లభించింది. కర్ణాటకతో జరుగుతున్న క్వార్టర్ మ్యాచ్‌లో విదర్భ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 460పరుగులు చేయగా.. సౌరాష్ట్రపై తమిళనాడు జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 300పరుగులు చేసింది. మరో క్వార్టర్స్‌లో ముంబయి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 384పరుగులకు ఆలౌట్ కాగా.. రెండోరోజు ఆట ముగిసే సమయానికి బరోడా జట్టు 2వికెట్లు నష్టపోయి 127పరుగులు చేసింది.

రైతుల హక్కులను ఉల్లంఘిస్తున్నాయి

- కేంద్రం, 4 రాష్ట్రాలపై సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ : శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతుల హక్కులను కేంద్రం, కొన్ని రాష్ట్రాలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనేక రైతు సంఘాలు తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కోసం చట్టపరమైన హామీని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ నిరసనలకు పిలుపునిచ్చిన తర్వాత, కేంద్రం, కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలు బెదిరించే ధోరణిలో ఆదేశాలు జారీ చేసి దేశ రాజధాని సరిహద్దులను పటిష్టం చేశాయని పిటిషన్ పేర్కొన్నది. "శాంతియుత నిరసనలతో అన్యాయానికి గురవుతున్న రైతుల ప్రయోజనాల కోసం పిటిషనర్ మాండమస్ రిట్‌ను కోరుతున్నారు" అని సిక్కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అగ్నోస్టోస్ థియోస్ దాఖలు చేసిన పిటిషన్‌లో తెలిపారు. కొంతమంది నిరసనకారులను బలవంతంగా అరెస్టు చేశారనీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అదుపులోకి తీసుకున్నాయని పిటిషన్‌లో ఆరోపించారు. సోషల్ మీడియా ఖాతాలను నిరోధించడం, ట్రాఫిక్‌ను మార్చటం, రోడ్లను నిరోధించటం వంటి నిషేధ చర్యలను కేంద్రం అనవసరంగా అమలు చేసిందని వివరించారు. హర్యానా, పంజాబ్, యూపీ, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, పెల్లెట్లు ప్రయోగించడం వంటి దూకుడు, హింసాత్మక చర్యలను అమలు చేశాయనీ, వారికి తీవ్ర గాయాలయ్యాయని పిటిషనర్ ఆరోపించారు. బాధిత రైతులు, వారి కుటుంబాలకు తగిన నష్టపరిహారంతో పాటు, పోలీసుల మానవ హక్కుల ఉల్లంఘనపై నివేదిక ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు.

రాజ్యాంగానికి ముప్పు

- మన జీవితాలను కష్టతరం చేస్తుంది
- ప్రజలు దీనిని ప్రతిఘటించాలి
- కర్నాటక సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు : భారత రాజ్యాంగానికి ఎలాంటి ముప్పు వాటిల్లినా, దానితో ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయనీ, అలాంటి బెదిరింపులను సమాజం ప్రతిఘటించాలని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెచ్చరించారు. బెంగళూరులో శనివారం జరిగిన రాజ్యాంగం, జాతీయ ఐక్యత సదస్సు 2024 ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాజ్యాంగం దళితుల అభ్యున్నతి కోసమే రూపొందించబడిందనీ, దేశ సామాజిక ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా లేదని దేశంలో ప్రచారం జరుగుతున్నది. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని సూచించే రాజ్యాంగంలోని మూల విలువలకు విరుద్ధమని మనం అర్థం చేసుకోవాలి" అని సిద్ధరామయ్య అన్నారు. "కాబట్టి, మనం ప్రతిఘటించాలి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి బెదిరింపులకు వ్యతిరేకంగా నిలబడాలి. దానిని రక్షించుకోవటం ద్వారా మనం మనుగడ సాగించాలి. లేకుంటే రాజ్యాంగానికి ముప్పు వాటిల్లటం మన జీవితాలను కష్టతరం చేస్తుంది" అని సీఎం అన్నారు.

లడఖ్‌కు రాష్ట్ర హోదా పరిశీలిస్తాం : కేంద్రం

న్యూఢిల్లీ : రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ నిబంధనలను లడఖ్ ప్రాంతానికి ఏ రీతిన అమలు చేయవచ్చో పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ అధికారులు, పౌర సమాజ నేతల మధ్య శనివారం అవగాహన కుదిరింది. మెజారిటీ బౌద్ధులు, షియా ముస్లిం ప్రాబల్యం గల ప్రాంతాలకు వరుసగా ప్రాతినిధ్యం వహించే లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కెడిఎ)లకు చెందిన సభ్యులు శనివారం లడఖ్‌లో కేంద్ర హోం శాఖ అధికారులను కలుసుకుని చర్చలు జరిపారు. డిసెంబరు 4 నుండి వీరు మూడో దఫా సమావేశమయ్యారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని ఎల్ఎబి, కెడిఎలు సంయుక్తంగా డిమాండ్ చేస్తున్నాయి. ఆరవ షెడ్యూల్‌లో లడఖ్‌ను చేరిస్తే ఆ ప్రాంతానికి గిరిజన హోదా వస్తుంది.

మూడవ ఏడాదిలోకి ఉక్రెయిన్ యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విధించాలని యోచిస్తున్నట్లు అమెరికా ఆర్థిక, విదేశాంగ, వాణిజ్య శాఖలు శుక్రవారం తెలిపాయి. 2022 ఫిబ్రవరి 24న యుద్ధం ప్రారంభమైన తర్వాత ఏకమొత్తంలో ఇన్ని ఆంక్షలు విధించడం ఇదే. రష్యా వాణిజ్య, వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని గురువారం న్యాయ విభాగం పలు అరెస్టులకు పాల్పడింది. యుద్ధంలో రష్యా ఉపయోగించడానికి వీలైన ఉత్పత్తులను ఎగుమతి చేశారన్న ఆరోపణలతో అనేక విదేశీ కంపెనీలపై ఆంక్షలు విధిస్తున్నట్లు యురోపియన్ యూనియన్ కూడా ప్రకటించింది.

రాజకీయ పరిష్కారం కావాలి : చైనా

ఉక్రెయిన్ సంక్షోభానికి సక్రమమైన, అర్థవంతమైన రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు, శాంతిని నెలకొల్పేందుకు అంతర్జాతీయ సమాజం కలిసి పని చేయాల్సిన అవసరం వుందని చైనా పేర్కొంది. భద్రతా మండలి సమావేశంలో మాట్లాడుతూ చైనా శాశ్వత ప్రతినిధి ఝాంగ్ జున్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ యుద్ధం అంతులేని నష్టాన్ని, విధ్వంసాన్ని కలిగిస్తున్నదని, తక్షణమే ఈ ఘర్షణలను ఆపాల్సిన అవసరం వుందని అన్నారు. శాంతి చర్చలు ప్రారంభించి, శాంతిని పునరుద్ధరించడానికి కృషి చేయాలన్నారు. అన్ని పక్షాల ప్రయోజనాల రీత్యా శాంతి స్థాపన జరగాలన్నారు.

ఢిల్లీ సరిహద్దులో ఉద్యమ జ్యోతులు

- కేంద్రం తీరుపై అన్నదాతల ధర్మాగ్రహం
- శంభూ, ఖనౌరీ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ
- కొనసాగుతున్న ఇంటర్నెట్ ఆంక్షలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్నదాతల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిపై కర్షకలోకం శనివారం కూడా వివిధ రూపాల్లో శాంతియుతంగా నిరసనాగ్రహాన్ని వ్యక్తం చేసింది. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టం తీసుకురావాలని, ఇందుకోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దులో మలి విడత పోరు సాగిస్తున్న రైతులు..శంభూ, ఖనౌరీ ప్రాంతాల్లోని ఉద్యమ శిబిరాల వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. తమ డిమాండ్లన్నిటిని నెరవేర్చేదాకా ఈ ఉద్యమ జ్యోతులు వెలుగులీనుతూనేవుంటాయని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కూడా వివిధ రూపాల్లో ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. వ్యవసాయ రంగ కార్పొరేటీకరణను వేగవంతం చేసే లక్ష్యంతో ఈ నెల 26 నుంచి 29 వరకు అబుదాబిలో జరిగే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) మంత్రుల స్థాయి సదస్సులో దీనిని గట్టిగా వ్యతిరేకించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. డబ్ల్యుటిఒ చర్యను, దానికి



శంభూ నిరసన శిబిరం వద్ద కొవ్వొత్తులు వెలిగించిన రైతులు

వంతపాడుతున్న దేశాల మంత్రుల దిష్టిబొమ్మలను ఆదివారం ఉద్యమ శిబిరాల వద్ద దగ్ధం చేయాలని నిర్ణయించాయి.

కొనసాగుతున్న ఇంటర్నెట్ ఆంక్షలు

రైతు ఆందోళన నేపథ్యంలో హర్యానా ప్రభుత్వం ఇంటర్నెట్‌పై విధించిన ఆంక్షలు కొనసాగుతున్నాయి. అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిస్సార్, ఫతేహాబాద్, సిర్సా తదితర ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్, బల్క్ మెసేజ్‌లపై నిషేధం విధించారు. ఈ నెల 11న విధించిన నిషేధం, ఇప్పటి వరకు ఏడు సార్లు పొడిగించారు. రైతులు చేస్తున్న ఢిల్లీ చలో మార్చ్‌ను ఈ నెల 29కి వాయిదా వేసుకున్న నేపథ్యంలో అప్పటి వరకు ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లోనే మకాం వేయాలని ఉమ్మడి కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ చలోకు సంబంధించి తదుపరి కార్యాచరణను 29న నిర్ణయించనున్నారు. అప్పటి వరకు పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీలోని నిరసన కేంద్రాల వద్ద రైతులు బైఠాయించనున్నారు.

హర్యానా పోలీసులపై చర్యలు తీసుకోనిదే యువరైతు శుభ్ కరణ్ సింగ్ మృతదేహాన్ని స్వీకరించబోమని రైతు సంఘాలు, కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. మూడు రోజులుగా శుభ్ కరణ్ మృతదేహాన్ని మార్చురీలోనే ఉంచారు. పంజాబ్ ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా ఆయన కుటుంబం తిరస్కరించిన సంగతి విదితమే.

కాంగ్రెస్, ఆప్ మధ్య కుదిరిన పొత్తు

- ఐదు రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య పొత్తు కుదిరింది. ఢిల్లీ సహా గుజరాత్, హర్యానా, చండీగఢ్, గోవాలో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది. సీట్ల సర్దుబాటుపై పలు దఫాల చర్చల అనంతరం ఇరు పార్టీలూ ఒప్పందానికి వచ్చాయి. ఈ మేరకు ఐదు రాష్ట్రాల్లో కలిసి పోటీ చేస్తున్నట్టు శనివారం అధికారికంగా ప్రకటించాయి. శనివారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్, ఆప్ నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో వెల్లడించారు. మొత్తం ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్-ఆప్ కలిసి పోటీ చేస్తున్నట్టు ప్రకటించాయి. దేశ రాజధాని ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలకు గానూ అధికార ఆప్ నాలుగు స్థానాల్లో పోటీ చేయనుంది. మూడు స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది. పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీలో పోటీ చేయనుంది. ఇక కాంగ్రెస్ నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ, చాందినీ చౌక్ స్థానాల్లో బరిలో ఉంటుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ వెల్లడించారు.



ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో అభివాదం చేస్తున్న ఆప్, కాంగ్రెస్ నేతలు

గుజరాత్‌లో 26 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్ 24 స్థానాల్లో పోటీ చేయనుంది. ఆప్‌కు రెండు స్థానాలు కేటాయించారు. భరూచ్, భావ్‌నగర్‌లో ఆప్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. అదేవిధంగా హర్యానాలో మొత్తం 10 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్‌కు 9 స్థానాల్లో పోటీకి దిగనుంది. ఆప్ ఒక్కస్థానం కురుక్షేత్రలో బరిలో నిలవనుంది. గోవా, చండీగఢ్ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ మాత్రమే పోటీలో నిలిచేలా ఒప్పందం కుదిరినట్టు ముకుల్ వాస్నిక్ తెలిపారు. ఇక గోవా, చండీగఢ్ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ ఒంటరిగానే బరిలో దిగనుంది. గోవాలో ఉన్న రెండు లోక్‌సభ నియోజకవర్గాలు, చండీగఢ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.

పంజాబ్‌లో విడివిడిగానే..

మరోవైపు పంజాబ్‌లో ఇరు పార్టీల మధ్య ఎలాంటి పొత్తు ఉండబోదని ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే స్పష్టం చేశారు. పంజాబ్‌లో మొత్తం 13 స్థానాల్లో ఆప్, కాంగ్రెస్ విడివిడిగానే బరిలోకి దిగుతాయని చెప్పారు.

ముస్లిం వివాహాలు-విడాకుల చట్టం రద్దు

- అసోం బిజెపి ప్రభుత్వ ఆమోదం

దిస్‌పూర్ : 1935వ సంవత్సరపు అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల నమోదు చట్టం రద్దుకు బిజెపి నేతృత్వంలోని అసోం ప్రభుత్వం శుక్రవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) అమలులో ఇది ముందడుగు అని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యానించారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఈ నిర్ణయం ఉపకరిస్తుందని అసోం మంత్రి జయంత మల్లా బారువా చెప్పారు. ఇది వలస పాలకుల కాలం నాటి చట్టమని ఆయన అన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడమే ఈ చట్టం రద్దు యొక్క ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి చెబుతున్నప్పటికీ రాష్ట్రంలోని ముస్లిం కుటుంబాలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శకులు అంటున్నారు. యుసిసికి సంబంధించిన బిల్లును ఇప్పటికే ఉత్తరాఖండ్ ఆమోదించగా, గుజరాత్ త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు బిల్లును సిద్ధం చేసింది. భారతీయ ముస్లింల ప్రాథమిక హక్కులను యుసిసి ఉల్లంఘిస్తోందని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సహా పలువురు నేతలు ఆరోపించారు.

అధికార పంపక ఒప్పందం కుదిరినా

రాజకీయ అనిశ్చితిలోనే పాక్

ఇస్లామాబాద్: కొత్త సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు విషయమై పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ (పిఎంఎల్-ఎన్), పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) మధ్య ఒప్పందం కుదిరినప్పటికీ భారీ యెత్తున రిగ్గింగ్ చోటు చేసుకున్న ఈ ఎన్నికల ఫలితాలను తాము గుర్తించడం లేదని ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ)తో సహా పలు పార్టీలు ప్రకటించాయి. దీంతో పాకిస్తాన్ రాజకీయ అనిశ్చితి నుండి ఇప్పట్లో బయటపడేలా కనిపించడం లేదు. ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ ఖైబర్ ఫఖ్తూంఖ్వాలో వామపక్ష అవామీ నేషనల్ పార్టీ నిరసన ఆందోళనలకు పిలుపునిచ్చింది. పిటిఐ ఇప్పటికే దేశ వ్యాపితంగా నిరసనలు చేపట్టింది. ఎన్నికల్లో రిగ్గింగ్‌కు వ్యతిరేకంగా మితవాద పార్టీ జమాతే ఉలేమా- ఇ ఇస్లామ్ ఫజల్ (జెయుఐ-ఎఫ్) విడిగా నిరసనలకు పిలుపునిచ్చింది. 2018లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక స్థానం గెలుచుకున్న అవామీ నేషనల్ పార్టీ (ఎఎన్‌పి) ఈ సారి ఒక్క సీటు కూడా గెలవలేదు. పోలింగ్‌కు ముందు, ఓట్ల లెక్కింపు సందర్భంలోనూ భారీగా అక్రమాలు, ఫలితాలను తారు మారు చేయడం వంటివి చోటు చేసుకోవడం వల్లే తమ పార్టీ ఓడిపోయిందని ఎఎన్‌పి నేత ఒకరు పేర్కొన్నారు. అక్రమాలు, మ్యానిపులేషన్ వంటివి లేకుండా ఎన్నికలు న్యాయంగా జరిగి వుంటే గత సారి కన్నా ఎక్కువ స్థానాలు తమకు దక్కేవని జెయుఐ-ఎఫ్ పేర్కొంది. ఆ పార్టీకి ఈ సారి నాలుగు స్థానాలే లభించాయి.

రిగ్గింగ్, ఫలితాల తారుమారు వంటివి లేకుంటే తమకు సంపూర్ణమైన మెజార్టీ లభించేదని పిటిఐ పేర్కొంది. ఈ ఎన్నికల ఫలితాలను తాము కోర్టుల సవాల్ చేస్తామని తెలిపింది. పంజాబ్ అసెంబ్లీలో తమకు స్పష్టమైన మెజార్టీ ఉన్నా, అసెంబ్లీ తొలి సమావేశానికి హాజరుకాకుండా తమ సభ్యులను అడ్డుకున్నారని పిటిఐ పేర్కొంది. నేరుగా ఎన్నికైన స్థానాలకు కాకుండా, 70 రిజర్వుడు స్థానాలను పార్టీలకు లభించిన ఓటింగ్ శాతాన్ని బట్టి కేటాయించడంలో ఎన్నికల సంఘం విఫలమైంది. పిటిఐ తరపున ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన ప్రతినిధులను సున్నీ ఇత్తెహాదుల్ కౌన్సిల్ (ఎస్ఐసి) పార్టీలో కలిపి తమకు ఇంత



ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్, అక్రమాలు చోటుచేసుకున్నందుకు నిరసనగా ఖైబర్ ఫంక్వ్యాన్ ప్రావిన్స్‌లోని చార్సద్దాలో అవామీ నేషనల్ పార్టీ నిర్వహించిన భారీ ర్యాలీ

ఓటింగ్ శాతం ఉంది కాబట్టి పార్టీ ప్రాతిపదికన రిజర్వుడు స్థానాలను కేటాయించాలని కోరింది. ఈ ఎన్నికల్లో ఎస్ఐసి నిజానికి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. సొంతంగా పార్లమెంటులో ఒక్క స్థానం కూడా గెలవలేని ఎస్ఐసి పార్టీకి రిజర్వుడు స్థానాలను కేటాయించే విషయమై ఎన్నికల సంఘం ఎటూ తేల్చుకోలేకపోవడమే ఈ జాప్యానికి కారణమని ఇసి వర్గాలు తెలిపాయి. పిటిఐపై ఎన్నికలకు ముందు నిషేధం విధించినందున పార్లమెంటు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు పలువురు ఇండిపెండెంట్లుగా ఎన్నికల్లో పోటీ చేయాల్సి వచ్చింది. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ప్రతినిధులను కూడా ఇదే ఉద్దేశంతో ఎస్ఐసిలో విలీనం చేసింది.

పిఎంఎల్-ఎన్, పిపిపి మధ్య కుదిరిన అధికార పంపక ఒప్పందం ప్రకారం ప్రధాన మంత్రి పదవిని పిఎంఎల్- ఎన్ నేత, మాజీ ప్రధాని షెబాజ్ షరీఫ్‌కు అప్పగించనున్నారు. దీనికి ప్రతిగా దేశాధ్యక్షపదవి పిపిపి నేత అసిఫ్ అలీ జర్దారీకి ఇవ్వనున్నారు. దీంతోబాటు పంజాబ్, ఖైబర్ ఫంక్వ్యాన్ రాష్ట్రాల గవర్నర్ల పదవులు కూడా పిపిపికి కేటాయించారు. సింధు గవర్నరు పదవిని ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ (ఎంక్యుఎం)కు ఇవ్వనున్నారు.

పాకిస్తాన్ ఎన్నికల సంఘం వెల్లడించిన తుది ఫలితాల ప్రకారం నేరుగా ఎన్నికలు నిర్వహించిన మొత్తం 265 పార్లమెంటు స్థానాలకు గాను పిటిఐ బలపరిచిన ఇండిపెండెంట్లు 90 స్థానాలు గెలుచుకోగా, పిఎంఎల్-ఎన్-75, పిపిపి-54, ఎంక్యుఎం-17 స్థానాలను సాధించాయి.

పాకిస్తాన్ పార్లమెంటు ఎగువ సభ అయిన సెనేట్ ప్రతినిధులను కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలు ఎన్నుకోవాల్సి ఉంది. కొత్త అసెంబ్లీలు కొలువుదీరిన తరువాత సెనేట్ ఎన్నికలు జరుగుతాయి.


అది యుద్ధం కాదు, మారణహోమం !

- ఇజ్రాయిల్‌పై మండిపడ్డ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా

డెయిల్ అల్-బలా, గాజా : గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ మారణహోమానికి పాల్పడుతోందంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా విమర్శించారు. గాజపై ఇజ్రాయిల్ మిలటరీ దాడులు నాజీల అకృత్యాలను తలపిస్తున్నాయంటూ వారం రోజుల క్రితమే లూలా తీవ్రంగా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో నేడు మరోసారి ఘాటుగా విమర్శించారు. 'అబద్ధాలు, అసత్యాలకు పరువును వదులుకోను' అంటూ ఎక్స్‌లో లూలా పోస్టు పెట్టారు. గాజాలో ఇజ్రాయిల్ వ్యవహరిస్తున్న తీరును నాజీల దారుణాలతో పోలుస్తూ తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వస్తున్న డిమాండ్లను ప్రస్తావిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. 'ఇజ్రాయిల్ ప్రభుత్వం చేస్తోంది యుద్ధం కాదు, మారణహోమం, మహిళలు, పిల్లలను హతమారుస్తున్నారు.' అని ఆయన శనివారం నాటి పోస్టులో స్పష్టం చేశారు. లూలా గత వారం చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఇజ్రాయిల్ ఆయనను అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించింది. బ్రెజిల్ రాయబారిని పిలిపించి, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయిల్‌లో బ్రెజిల్ రాయబారిని చర్చల నిమిత్తం లూలా వెనక్కి పిలిపించారు. ఇజ్రాయిల్‌పై విచారణ చేపట్టాలంటూ గత నెల్లో దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయ స్థానంలో ఫిర్యాదు చేసింది.

26 నుండి అబూదాబిలో డబ్ల్యుటిఓ సమావేశాలు

దుబాయ్ : ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) 13వ మంత్రిత్వ స్థాయి సమావేశం అబూదాబిలో ఈ నెల 26 నుండి 29వరకు జరుగుతుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన నియమ నిబంధనలపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా మంత్రులు, సీనియర్ అధికారులు, ప్రైవేటు రంగ రుణదాతలు, ఎన్‌జిఓలు, పౌర సంఘాల ప్రతినిధులు సమావేశాలకు హాజరవుతారు. అందరినీ కలుపుకుని పోయే వాణిజ్య వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్ళాలన్నదే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశ్యంగా వుంది. వాణిజ్య రంగంలో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేందుకు, వాణిజ్య నిబంధనలను సవరించేందుకు, అంతర్జాతీయ వాణిజ్య విధానానికి ఎజెండా నిర్దేశించేందుకు మంత్రిత్వ స్థాయి సమావేశాలు సభ్య దేశాలకు కీలకమైన వేదికలుగా వ్యవహరిస్తాయి. వాణిజ్య విధానాలను మరింత మెరుగుపరుచుకునే క్రమంలో ఎన్‌జిఓలతో, ప్రైవేటు రంగంతో, పౌర సమాజంతో సహకారాన్ని, భాగస్వామ్యాలను మరింత పెంచుకునేందుకు, విస్తరించేందుకు ఈ సమావేశం ఒక అవకాశాన్ని కల్పిస్తుంది.





దిండిగల్ సభలో ప్రసంగిస్తున్న ప్రకాశ్ కరత్

అత్యంత అవినీతికర పార్టీ బిజెపినే

- బిజెపిని గద్దె దింపడమే ప్రస్తుత లక్ష్యం
- దిండిగల్ సభలో ప్రకాష్ కరత్

దిండిగల్ : దేశంలో అత్యంత అవినీతిమయమైన పార్టీ బిజెపి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ అన్నారు. తమిళనాడులోని దిండిగల్‌లో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన, ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయడం ద్వారా విరాళాలు అందచేసేందుకు కార్పొరేట్ సంస్థలకు వెసులుబాటు కల్పిస్తూ 2018లో బిజెపి కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ప్రకారం దాత పేరు వెల్లడించాల్సిన అవసరం లేదని, ఆ రకంగా బిజెపి రూ6వేల కోట్లను వసూలు చేసిందని కరత్ విమర్శించారు. అదే సమయంలో మొత్తంగా ప్రతిపక్షాలన్నీ కలిపి రూ.1500కోట్లు విరాళాలు అందుకుని వుంటాయన్నారు.

ఎలాంటి సిగ్గు, తత్తరపాటు, భయం లేకుండా బిజెపి ప్రభుత్వం ఇందుకు పాల్పడిందన్నారు. ఈ పద్ధతిని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆనాడే కోర్టును ఆశ్రయించిందన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలను తిరస్కరించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఎం అని పేర్కొన్నారు. ఐదేళ్ళపాటు ఈ విషయంలో ఎటూ తేల్చని సుప్రీం కోర్టు ఎట్టకేలకు ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పిందన్నారు. దీనివల్ల అవినీతి పెచ్చరిల్లుతుందని స్పష్టం చేసిందన్నారు.

అవినీతిని చట్టబద్ధం చేసిన తీరుతో బిజెపి అత్యంత అవినీతికర పార్టీగా మారిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్ళిందన్నారు. అయోధ్యలో ఆలయ నిర్మాణంతో ఇది ఆగిపోదని, సమీపంలోని మసీదులను ధ్వంసం చేయడం ద్వారా ప్రజలను వారు విభజిస్తారని విమర్శించారు. లౌకికవాద దేశం అన్న మాటకు అర్థం కోల్పోతోందని అన్నారు.

భారత రిపబ్లిక్‌ను కాపాడే ఏకైన లక్ష్యంతో మనందరం ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని పరిరక్షించాల్సిన బృహత్తర బాధ్యత ప్రతిపక్షాలపై వుందన్నారు. ఫాసిస్ట్ బిజెపిని అధికారం నుండి పారద్రోలాలని పిలుపిచ్చారు. బిజెపి సాగించే హిందూత్వ మతోన్మాద రాజకీయాల వల్ల భవిష్యత్ సురక్షితంగా వుండదన్నారు.

దేశంలో బడా పెట్టుబడిదారులకు పాలక పార్టీ బహిరంగంగానే కొమ్ము కాస్తోందన్నారు. వారి వ్యాపార సామ్రాజ్యాలకు అవసరమైన ఆర్థిక, వాణిజ్య విధానాలను అనుసరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి రాష్ట్రంలోనూ ప్రతిపక్ష నేతలు కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులకు లక్ష్యంగా మారుతున్నారని విమర్శించారు. ఒకవేళ వారెవరైనా బిజెపిలో చేరితే ఇక వారిపై ఎలాంటి కేసులు, దాడులు వుండవన్నారు.

మరోసారి బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకునే ధ్యేయంతో 26 ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి లక్ష్యంతో ఏక తాటిపైకి వచ్చాయన్నారు. బిజెపిని ఏకాకిని చేసి, సమైక్యంగా పోరు సల్పడంలో సిపిఎం తన వంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తుందని కరత్ చెప్పారు.

పేపర్ లీక్ ప్రదేశ్

- యోగి సర్కార్‌పై పోలీసు అభ్యర్థుల ఆగ్రహం
- మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్

లక్నో : బిజెపి ప్రభుత్వ హయంలో ఉత్తరప్రదేశ్..పేపర్ లీక్ ప్రదేశ్‌గా మారిపోయిందని పలువురు నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తం చేశారు. యుపిలో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పేపర్ లీక్ అక్కడి అభ్యర్థులను అగమ్యగోచరంగా తయారు చేసింది. దీంతో యువత పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తోంది. పేపర్ లీక్ అయిన ఈ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన భారీ నిరసనలో భాగంగా.. లక్నోలోని ఎకో గార్డెన్ గ్రౌండ్‌లో ఇవే నినాదాలు ప్రతిధ్వనించాయి.

ఆగ్రహానికి గురైన ఆశావహులు పలుమార్లు అసెంబ్లీ వైపు కవాతు చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఘటనా స్థలంలో ఉన్న పోలీసు సిబ్బంది నిరసన స్థలమైన ఎకో గార్డెన్ ప్రధాన గేటును అడ్డుకుని మూసివేశారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన అభ్యర్థి అశ్వనీ వర్మ మాట్లాడుతూ "పరీక్ష ప్రారంభానికి గంటల ముందు చాలా మంది అభ్యర్థులు ప్రశ్నపత్రాన్ని పొందగలిగారు. అటువంటి పరిస్థితులలో, మా కృషి ఫలించలేదు. అందుకే మేము పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. నిరసనలో భాగమైన ఆదేశ్, ఆకాష్ మాట్లాడుతూ పేపర్ ప్రారంభం కాకముందే దాదాపు 145 ప్రశ్నలకు సమాధానాలు వేలాది మంది అభ్యర్థులకు చేరాయనీ, ఆశావాహుల కలలు గల్లంతయ్యాయని తెలిపారు. "మేము గత 5-6 సంవత్సరాలుగా పరీక్ష కోసం ఎదురు చూస్తున్నాం. అది జరిగినప్పుడు, పేపర్ లీక్ అయింది. చాలా సంవత్సరాలు పరీక్ష కోసం సిద్ధమైన పేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థి నిరాశకు గురయ్యాడు" అని ఆకాష్ న్యూస్‌క్లిక్‌తో అన్నారు. ఫిబ్రవరి 17, 18 తేదీల్లో జరిగిన రిక్రూట్‌మెంట్ పరీక్ష సోషల్ మీడియాలో పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు గుప్పుమన్నాయి. పరీక్ష ప్రారంభానికి 8-12 గంటల ముందు చాలా మంది అభ్యర్థుల వద్ద పేపర్ ఉన్నదనీ, రూ.50,000 నుంచి రూ.2 లక్షల మధ్య ధరలో పేపర్ అందుబాటులో ఉన్నదని అభ్యర్థులు ఆరోపించారు. 60,244 కానిస్టేబుళ్ల పోస్టులకు దాదాపు 48 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, రిక్రూట్‌మెంట్ పరీక్షలో మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడినందుకు 244 మందిని అరెస్టు చేశారు. ఒక అభ్యర్థి పేపర్ లీక్ ఘటనతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పరీక్షను సరిగ్గా నిర్వహించలేక, అభ్యర్థుల ఆశలను గల్లంతు చేసిన యోగి సర్కారు ఇందుకు బాధ్యత వహించాలని కానిస్టేబుల్ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇటు ప్రతిపక్ష ఎస్పీ సహా ఇతర విపక్ష పార్టీలు సైతం యోగి సర్కారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

సుప్రీం తీర్పు అమలు జరిగేనా ?

- ఎన్నికల బాండ్ల పథకంపై కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శైలేష్ గాంధీ

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఈ నెల 15న ఇచ్చిన తీర్పు సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రజలకు ఉన్న హక్కును చాటిచెప్పింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని తెలుసుకునే హక్కు పౌరులకు ఉంటుందని ఈ తీర్పు స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల కొనుగోలుకు సంబంధించిన వివరాలన్నింటినీ మార్చి 13 నాటికి బయటపెట్టాలని న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాలు అమలైనప్పుడే తీర్పుకు సార్థకత చేకూరుతుంది. అయితే తీర్పు అమలుపై పరిశీలకులు కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

సుప్రీం ఆదేశాల అమలు నుండి తప్పించుకునేందుకు ప్రభుత్వం మార్గాలను అన్వేషించే అవకాశం ఉంది. ముఖ్యంగా మే 15 వరకూ సమాచారాన్ని బహిర్గతం చేయకుండా తాత్సారం చేయవచ్చు. అప్పటికి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. కొత్త ప్రభుత్వం కూడా కొలువు తీరుతుంది. అయితే సుప్రీం తీర్పు అమలును వాయిదా వేయవచ్చా అనేదే ఇక్కడ ప్రశ్న. గతంలో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్నాయన్న విషయాన్ని గమనించాల్సి ఉందని కేంద్ర సమాచార మాజీ కమిషనర్ శైలేష్ గాంధీ తెలిపారు.

తీర్పు ఇచ్చినా...

2011లో సమాచార హక్కు పిటిషన్లకు సంబంధించిన అప్పీళ్లపై శైలేష్ నిర్ణయం తీసుకుంటూ ఆర్‌బీఐకి ఆదేశాలు జారీ చేశారు. పన్ను ఎగవేతదారుల జాబితా, బ్యాంకుల ఆడిట్ నివేదికలు, తనిఖీ రిపోర్టులకు సంబంధించిన సమాచారాన్ని పౌరులకు అందజేయాలంటూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. అయితే దీనిపై ఆర్‌బీఐ స్టే ఉత్తర్వులు పొందింది. 2015 డిసెంబర్‌లో శైలేష్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. సమాచార కమిషనర్ జారీ చేసిన ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అయితే ఇప్పటి వరకూ సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా సమాచారాన్ని ఆర్‌బీఐ అందజేయలేదు. చట్టపరంగా సవాళ్లు చేశారు. సుప్రీంకోర్టు బెంచ్ ఎదుట కథ కొనసాగుతూనే ఉంది. తీర్పును అమలు చేయడం లేదంటూ సుప్రీంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ కూడా దాఖలైంది. దీనిపై 2019లో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది కూడా. అయితే ఇప్పటికీ ఈ వ్యవహారం కోర్టులో నలుగుతునే ఉంది.

ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
सत्यमेव जयते

మోడీ ప్రభుత్వపు హామీ

ఆయుష్మాన్ భారత్, వికసిత్ భారత్



స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి

5 కొత్త ఎయిమ్స్‌లను ఒకే రోజు జాతికి అంకితం చేయనున్నారు

AIIMS రాజ్‌కోట్ | AIIMS భటిండా | AIIMS రాయబరేలి | AIIMS కళ్యాణి | AIIMS మంగళగిరి

వీటితోపాటు, 23 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో రూ.11,700 కోట్ల కంటే ఎక్కువ విలువైన 200 ఆరోగ్య ప్రాజెక్టులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవం

- PGI చండీగఢ్‌లోని ఫిరోజ్‌పూర్ మరియు సంగ్రూర్ సెంటర్
- JIPMER పుదుచ్చేరి యొక్క యానాం సెంటర్ మరియు కారైకల్ క్యాంపస్
- ICMR NIRT యొక్క తిరువళ్లూరు టిబి పరిశోధన కేంద్రం
- జాతీయ ఆరోగ్య మిషన్ మరియు PM-ABHIM కింద ఆరోగ్య సౌకర్యాలు
- నిసర్గ్ గ్రామ్ నేచురోపతి ఇన్‌స్టిట్యూట్
- సెంట్రల్ యోగా అండ్ నేచురోపతి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఝజ్జర్

» ఐదు కొత్త ఎయిమ్స్‌లు గుజరాత్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ మరియు వారి పొరుగు రాష్ట్రాలకు చెందిన 50 కోట్ల మందికి పైగా ప్రజల సాధారణ మరియు సూపర్ స్పెషాలిటీ సంరక్షణతోసహా వైద్య అవసరాలను తీరుస్తుంది.

» కొత్త ఎయిమ్స్‌లోని 500 ఎంబీబీఎస్ సీట్లు వైద్యరంగంలో నాణ్యమైన విద్యను కోరుకునే విద్యార్థులకు అవకాశాలను పెంచుతాయి.

» 200 కంటే ఎక్కువ ఆరోగ్య ప్రాజెక్టులు దేశంలో ప్రాథమిక మరియు క్రిటికల్ కేర్ వైద్య సేవలను బలోపేతం చేస్తాయి, ఆరోగ్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచుతాయి

ప్రారంభించు వారు

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఫిబ్రవరి 25, 2024 | మ.3గం.లు | రాజ్‌కోట్, గుజరాత్

ఆరోగ్యానికి మోదీ ప్రభుత్వం హామీ:

» దేశంలోని ప్రతి మూలలో ఉన్నత స్థాయి వైద్య సేవలను అందించడానికి 23 AIIMS


» 1 లక్ష 64 వేల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తాయి.


» 31 కోట్ల కంటే ఎక్కువ ఆయుష్మాన్ కార్డ్‌లు రూ.5 లక్షల వరకు ఉచిత ఆసుపత్రి మరియు చికిత్సకు హామీ ఇస్తున్నాయి

» 10,600 కంటే ఎక్కువ పిఎం-జన్ ఔషధి కేంద్రాలు అందరికీ సరసమైన మరియు నాణ్యమైన మందులను అందిస్తాయి




AIIMS రాజ్‌కోట్


AIIMS బటిండా


AIIMS రాయబరేలి


AIIMS కళ్యాణి


AIIMS మంగళగిరి

cbc 17102/13/0063/2324

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని చూడండి

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68